TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి

అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 15 సంవత్సరాలుగా ప్రజాదరణ పొందుతున్న ప్రచురితమవుతున్న ప్రముఖ దినపత్రిక తెలంగాణవాణి ప్రజల, పాఠకుల మన్ననలు పొందింది.

1, ఉమ్మడి జిల్లా బ్యూరో ఇంఛార్జీలు
2, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
3, నియోజకవర్గ ఇంఛార్జీలు
4, మండల రిపోర్టర్లు

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును

సంప్రదించాల్సిన నంబర్లు

9441558369, 9182328292, 9912758107

సంపుటి: 15 సంచిక:119 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ ,హైదరాబాద్ సోమవారం 16-06-2025 పేజీలు :8 వెల,రూ : 2.00

# ఎంపి'లో ఎన్‌కౌంటర్

**-నలుగురు మావోల మృతి**



భోపాల్,జూన్15(ఆర్ఎన్ఎ) :మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఆ అటవీ ప్రాంతంలో వారు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో భద్రతా బలగాలను మావోయిస్టులు గమనించడంతో.. వారిపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టు-కోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాల్లోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ యా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇంకోవైపు 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో వారి నిర్మూలన కోసం కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోయిస్టులు చేసిన విన్నపాన్ని అటు- కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు- ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

## సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను

# ప్రారంభించండి

**సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సూచన**



హైదరాబాద్ :
రాష్ట్రంలో వీఎఫ్ఎక్స్, గేమింగ్, ఆడియో విజువల్స్ రంగాలకు సంబంధించి సెంట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేయాల్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో కేంద్ర మంత్రి జయంత్ చౌదరి ఆదివారం సమావేశమయ్యారు. ఐటీఐ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఈసెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.తాము ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో సెంట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేసి దానిని ఐటీఐలకు అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై ముఖ్యమంత్రిని కేంద్ర మంత్రి అభినందించారు. జాతీయ నైపుణ్య శిక్షణ కింద యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి మద్ధతు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వేములవాడలో మొదలైన రోడ్డు విస్తరణ పనులు

**- జెసిబి లతో మటన్ మార్కెట్ నిర్మాణాలను తొలగిస్తున్న దృశ్యం...**
**- అమరవీరుల స్తూపం నుండి రాజన్న ఆలయం వరకు కూల్చివేతలు...**
**- 260 మంది నిర్వాసితుల్లో 60 మందికి పరిహారం...**
**- పోలీసుల భారీ బందోబస్తు మధ్య వెడల్పు పనులు...**

**వేములవాడ,జూన్ 15 (తెలంగాణ వాణి ఆర్ సి ఇంచార్జ్) :**



దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి, పట్టణ అభివృద్ధిలో భాగంగా ఆదివారం రోజున అమరవీరుల స్థూపం నుండి రాజన్న ఆలయం వరకు విస్తరణ పనులను ఆర్ అండ్ బి శాఖ, మున్సిపల్ అధికారులు విస్తరణ పనులను ప్రారంభించారు. ప్రభుత్వ, దేవాలయం సంబంధించిన సముదాయ దుకాణాలను జెసిబి లతో తొలగించారు.వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ సౌలభ్యం కోసం చేపట్టిన మెయిన్ రోడ్ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మటన్ మార్కెట్ ప్రాంతంలో నిర్మాణాల తొలగింపులో అధికారుల చర్యలు మొదలయ్యాయి. అమరవీరుల స్తూపం నుండి రాజన్న ఆలయం వరకు ఉన్న నిర్మాణాలపై కూల్చివేతలు కొనసాగుతుండగా,2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించిన ప్రభుత్వం.260 మంది నిర్వాసితులలో ఇప్పటి వరకు దాదాపు 60 మంది బాధితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించినట్లు సమాచారం. ఇళ్ల స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం కింద రూ. 47 కోట్ల 80 లక్షల రూపాయలు కలెక్టర్ ఖాతాలో జమ అయ్యాయని అధికారులు వెల్లడించారు. నిర్వాసితులందరికీ ప్రభుత్వం నష్ట పరిహారం అందజేస్తుందని తెలిపారు. గత 15 రోజుల క్రితమే నిర్వాసితులకు భవనాలు ఇండ్లు ఖాళీ చేయాలని నోటీసులు పంపినట్లుగా అధికారులు తెలియజేశారు.మిగతా నిర్వాసితుల చెక్కులను కోర్టులో జమ చేసినట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం కూల్చివేతలు మూడు,నాలుగు రోజుల్లో పూర్తికావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రజల సహకారంతో ఈ పనులు సాఫీగా జరుగుతున్నాయి.పట్టణ అభివృద్ధి దృష్ట్యా ఈ రహదారి విస్తరణ ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. రోడ్డు వెడల్పులు భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా సుమారుగా 200 మంది పోలీసుల బందోబస్తు మధ్య రోడ్డు విస్తరణ పనులను అధికారులు పనులను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ అండ్ బి,దేవాలయ, మునిసిపల్ శాఖల అధికారులతో పాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 42శాతం బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

**సామాజిక తెలంగాణ కోసం విద్యార్థులు పోరాడాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**




హైదరాబాద్,
బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఊరుకోబోమని రేవంత్ సర్కారును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్‌లో పెద్ద సంఖ్యలో చేరారు. వారికి కండువా కప్పి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థి లోకం కదిలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండి కొట్లాడారని.. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారన్నారు. అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని.. సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలన్నారు. బీసీ బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగానే.. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచన సరికాదన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్లకు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కర్నాటకలో కులగణన ఎలా చేయాలో అక్కడి సీఎం సిద్ధరామయ్యకు నేర్పించానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని.. సీఎం ఈ ప్రకటన చేసిన గంట సేపటికే కాంగ్రెస్ అధికారికంగా ఒక ఫొటో విడుదల చేసిందని.. ఆ ఫొటోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారని.. రేవంత్ రెడ్డి మాత్రం లేరన్నారు. దీన్ని బట్టే రేవంత్ రెడ్డి ఎన్ని అబద్దాలు ఆడుతున్నారో అర్థమవుతుందన్నారు.

## జగన్‌తో మిలాఖత్

# కృష్ణా జలాల దోపిడి

**✦ కృష్ణాజలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం ✦ పదేళ్లలో దోచిపెట్టిన ఘనలు బిఆర్ఎస్ పాలకులు ✦ బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం ✦ హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్,జూన్14(ఆర్ఎన్ఎ):**



నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీారెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీారెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు- పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.

## వారాహి మాతకు

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆది దంపతులు

**- ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత....**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ,జూన్ 15 (తెలంగాణ వాణి ఆర్ సి ఇంచార్జ్) :
ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం రోజున వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో వారాహి పూజ,హెూమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని,వారాహి అమ్మవార్ల దీవెనలతో అందరు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.సకాలంలో వర్షాలు పడి ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ వాణి

## మెదక్ పట్టణ స్వర్ణకారుల సంఘం సర్వసభ్య సమావేశం



**మెదక్ జిల్లా జూన్ 15: (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ఆదివారం రోజున మెదక్ పట్టణ స్వర్ణకార సంఘం సభ్యుల సర్వ సభ్య సమావేశం సాయంత్రం 6 గంటల నుండి ఏడు గంటల వరకు కాళికాదేవి మాత అమ్మవారి ఆలయంలో ఈ సమావేశం ఏర్పాటు చేయబడినది ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ప్రతినెల చివరి శుక్రవారం అన్నప్రసాద కార్యక్రమం గురించి సంఘ సభ్యుల సలహాలు సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సభ్యులందరూ తమ వంతు బాధ్యతగా భావించి అన్నప్రసాద కార్యక్రమానికి భాగస్వామ్యులై తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరుచున్నారు ప్రతి కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు బ్రహ్మచారి ఏలేశ్వరం ఆలయ కమిటీ అధ్యక్షులు జమ్మికుంట బ్రహ్మచారి యువజన సంఘం అధ్యక్షులు రవి వయోజన సంఘం కార్యదర్శి సర్ఫ్ కాశీనాథ్ జనరల్ సెక్రెటరీ ఇటిక్యాల వేణు నాగేష్ నవీన్ దాసోజు శ్రీనివాస్ ర్యాకలసిద్ధిరాములు చెన్నాజు మహేష్ ముంద్రాయి శ్రీకాంత్ మత్తయి కోట శ్రీనివాస్ మరియు యువజన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వీడియో జర్నలిస్ట్ శ్రీనివాస్ మృతి తిరనిలోటు

### మృతికి సంతాపం తెలిపిన ఖేడ్ జర్నలిస్ట్ సంఘాలు



**నారాయణఖేడ్: జూన్ 15 (తెలంగాణ వాణి)**

వీడియో జర్నలిస్ట్ శ్రీనివాస్ మృతి తిరనిలోటని, ఆయన మృతికి సంతాపంగా ఆదివారం స్థానికి అతిథిగృహంలో నారాయణఖేడ్ జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో మౌనం పాటించి ఆయన చిత్రపటానికి నివాళులు ఆరోపించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ లు మాట్లాడుతూ..సంగారెడ్డి జిల్లాలో మహా న్యూస్ ఛానల్ లో వీడియో జర్నలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న నారాయణఖేడ్ నియోజకవర్గం కడపల్ గ్రామానికి చెందిన ఎం. శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అన్నారు. ఆయన మృతి తీరనిలోటన్నారు. ఆర్థిక ఇబ్బందులుతో మృతి చెందడంతో జర్నలిస్టులను కలచివేసిందన్నారు. మృతుడు శ్రీనివాస్ కుటుంబానికి ప్రభ్యత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యుజె, ఐజేయు, టీడబ్ల్యుజెఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అసిఫ్, సీనియర్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు అలీం , జీవన్, అమృత్, వెంకటేశం,వెంకట్ రాములు, గోవర్ధన్ రెడ్డి, కైసర్, నిసర్, మధు, భూమయ్య, రాములు, సయ్యద్ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్: శంకరంపేట్, జూన్ 15 (తెలంగాణ వాణి)**

శంకరంపేట్ మండల కేంద్ర పరిధిలోని బాయికడి పద్మయ్య ఫంక్షన్ హాల్ ఆదివారం, శంకరంపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకుతెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెర వేర్చలానే ఉద్దేశం తో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు,గత బిఅర్ఎస్ ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు గత ప్రభుత్వ 10 ఏండ్ల పాలనలో శంకరంపేట్ మండల పరిధిలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదన్నారు మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్లను నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్మాణ దశను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు,ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తున్నారు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని నిరుపేదలకుమహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల ఎంపీడీవో,మండల హౌసింగ్,అధికారులు,మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాంపల్లి మండల కేంద్రంలో ఆలయ పునర్నిర్మాణం

### ఆలయ చైర్మన్ కోట రఘునందన్



నాంపల్లి జూన్ 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)

నాంపల్లి మండల కేంద్రం లో ఆలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్ తెలియజేశారు జూన్ 18 న బుధవారం రోజున శ్రీ సీత రామాంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్టాపన జరిగి 41 రోజులు అయ్యింది మరియు బుధవారం రోజున హనుమాన్ దీప స్తంభంగరుత్మంతుని ప్రతిష్టాపన యజ్ఞం అన్నప్రసాద వితరణ మొదలగు కార్యక్రమములు జరుపబడును కావున గ్రామ ప్రజలు పెద్దలు పిల్లలు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు పత్రిక మిత్రులు ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో వచ్చి తీర్థ ప్రసాదములు స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని మనవి.

# పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు

ఇబ్రహీంపట్నం జూన్ 15 (తెలంగాణవాణి విలేకరి)

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ.పేదవారికి సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.ప్రజాభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం కృషి చేస్తుంది.ఇబ్రహీంపట్నం మండలంలో ఎవరు అయితే మొదటగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేస్తారో వారికి నేను 10.116/ రూపాయలు బహుమతిగా ఇస్తాను అని ప్రకటన చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి పేదింటి వారి సొంత కళను నెరవేర్చాలననే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందన్నారు పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇంటి కల అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనునిత్యం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం అన్నారు గ్రామాలలో జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ



ఇండ్లు అందజేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్నామన్నారు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్దేశించిన స్క్వేర్ పిట్స్ స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన చేసి ఒక్క రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేకపోయిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 18 నెలల వ్యవధిలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు కావున ప్రజలందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ బోరిగం రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగాం గంగాధర్, మహిళా మండలి అధ్యక్షురాలు లక్కడి నర్సవ్వ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు క్యాత%శీ% తిరుపతి రెడ్డి,అంకతి రాజన్న, మాజీ ఎంపీపీ దేవేందర్,మాజీమండల అధ్యక్షుడు కాశీరెడ్డి భాస్కర్ రెడ్డి, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మేడికొండ రమేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ముక్కెర వేణుగోపాల్ యాదవ్ ,కనక జగన్,గడ్డం శంకర్,కళ్ళెం గంగారెడ్డి,కనక నాగేష్, కాస ప్రశాంత్,మోర్తాడ్ గంగారెడ్డి,దామెర శ్రీనివాస్, రావుల గణేష్,బుస రాజేశ్వర్,తిప్పిరి అశోక్,మాజీసర్పంచ్ తలారి ఆనంద్,మాజీ ఉపసర్పంచ్ జనార్ధన్,నాంపల్లి.వెంకటాద్రి,రామానుజం, ఎర్దండి గంగా మాత టెంపుల్ చేర్మైన్ నాచుపల్లి రాజకుమార్,బండి రాజేష్,పల్లె రాజన్న, మోర్తాడ్ దేవరెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భాజపా హిందుత్వ ఫాసిస్టు కగార్ దాడిని ఖండించండి

**ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో జూన్ 20న బంద్ ను జయప్రదం చేయండి.!**

**భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్.!**

**హనుమకొండ జూన్ 15 (తెలంగాణ వాణి స్టాఫ్ రిపోర్టర్)**



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రిక ప్రకటన — తేది: 15-06-2025.

**భా.జ.పా హిందుత్వ ఫాసిస్టు కగార్ దాడిని ఖండిస్తూ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో జూన్ 20న బంద్ ను జయప్రదం చేయండి!**

**45 ఏళ్ళ సుదీర్ఘ విప్లవోద్యమ అనుభవం కలిగిన సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ టీఎల్ఎన్ఎస్ చలం అలియస్ ఆనంద్, సుధాకర్, గౌతం, 30 ఏళ్ళ విప్లవోద్యమ అనుభవం కలిగిన కామ్రేడ్ మైలారపు అడెల్ అలియస్ భాస్కర్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు 7గురిని క్రూరంగ హత్య చేసిన ప్రభుత్వ దమనకాండను తీవ్రంగా ఖండించండి!**

ప్రియమైన ప్రజలారా!

కేంద్రంలోని భా.జ.పా హిందుత్వ ఫాసిస్టు ప్రభుత్వం 2026 మార్చి నాటికి మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామని 2024 జనవరి నుండి అపరేషన్ కగార్ పేరుతో దేశంలోను మావోయిస్టు ఉద్యమ ప్రాంతాలన్నిటిలో తీవ్ర నిర్బంధాన్ని కొనసాగిస్తూ నరసంహారాలను కావిస్తున్నది. అటవీ సంపదను, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ఏకైక లక్ష్యంతో అటవీ ప్రాంతంలోని ఆదివాసులపై వారికి అండగా ఉండే మావోయిస్టు పార్టీపై వరుసగా దాడులు చేస్తూ 550 మందికి పైగా హత్యలు చేసింది. మే 21 న మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ నంబాల బసవరాజ్ తో పాటు 27 మంది కామ్రేడ్స్ ను పొట్టనపెట్టుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జూన్ 3వ తేదీ నుండి నేషనల్ పార్క్ లో మరొక చుట్టువేత దాడిని నిర్వహించి 7గురు కామ్రేడ్స్ ను హత్య చేసింది.

జూన్ 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు వారం రోజుల పాటు నేషనల్ పార్క్ ఏరియా అంతటా ఏరియా డామినేషన్ చేస్తూ వేల సంఖ్యలో బలగాలు చుట్టుముట్టి పెద్దఎత్తున జల్లెడపట్టాయి. అన్నపూర్ గుట్టలను జూన్ 4న బలగాలు మోహరించి చుట్టుముట్టి దాడికి పూనుకున్నాయి. జూన్ 4 రాత్రి చిమ్మచీకటిలో దళం కామ్రేడ్స్ రిట్రీట్ అవుతున్నప్పుడు దారి తప్పిన కామ్రేడ్ గౌతం దళం నుండి విడిపోయాడు. జూన్ 5న ఉదయం 9-10 గంటల మధ్యన ఒంటరిగా ఉన్న కామ్రేడ్ గౌతంను శత్రు బలగాలు చుట్టుముట్టడంతో

45 ఏళ్ళ సుదీర్ఘ విప్లవోద్యమ అనుభవం కలిగిన సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ టీఎల్ఎన్ఎస్ చలం అలియస్ ఆనంద్, సుధాకర్, గౌతం, 30 ఏళ్ళ విప్లవోద్యమ అనుభవం కలిగిన కామ్రేడ్ మైలారపు అడెల్ అలియస్ భాస్కర్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు 7గురిని క్రూరంగ హత్య చేసిన ప్రభుత్వ దమనకాండను తీవ్రంగా ఖండించండి!కేంద్రంలోని భా.జ.పా హిందుత్వ ఫాసిస్టు ప్రభుత్వం 2026 మార్చి నాటికి మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామని 2024 జనవరి నుండి ఆపరేషన్ కగార్ పేరుతో దేశంలోను మావోయిస్టు ఉద్యమ ప్రాంతాలన్నిటిలో తీవ్ర నిర్బంధాన్ని కొనసాగిస్తూ నరసంహారాలను కావిస్తున్నది. అటవీ సంపదను, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ఏకైక లక్ష్యంతో అటవీ ప్రాంతంలోని ఆదివాసులపై వారికి అండగా ఉండే మావోయిస్టు పార్టీపై వరుసగా దాడులు చేస్తూ 550 మందికి పైగా హత్యలు చేసింది. మే 21 న మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ నంబాల బసవరాజ్ తో పాటు 27 మంది కామ్రేడ్స్ ను పొట్టనపెట్టుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జూన్ 3వ తేదీ నుండి నేషనల్ పార్క్ లో మరొక చుట్టువేత దాడిని నిర్వహించి 7గురు కామ్రేడ్స్ ను హత్య చేసింది.జూన్ 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు వారం రోజుల పాటు నేషనల్ పార్క్ ఏరియా అంతటా ఏరియా డామినేషన్ చేస్తూ వేల సంఖ్యలో బలగాలు చుట్టుముట్టి పెద్దఎత్తున జల్లెడపట్టాయి. అన్నపూర్ గుట్టలను జూన్ 4న బలగాలు మోహరించి చుట్టుముట్టి దాడికి పూనుకున్నాయి. జూన్ 4 రాత్రి చిమ్మచీకటిలో దళం కామ్రేడ్స్ రిట్రీట్ అవుతున్నప్పుడు దారి తప్పిన కామ్రేడ్ గౌతం దళం నుండి విడిపోయాడు. జూన్ 5న ఉదయం 9-10 గంటల మధ్యన ఒంటరిగా ఉన్న కామ్రేడ్ గౌతంను శత్రు బలగాలు చుట్టుముట్టడంతో వారితో పోరాడుతూ కామ్రేడ్ గౌతం అమరుడయినాడు.కామ్రేడ్ గౌతం పశ్చిమ్ గోదావరి జిల్లాలోని సత్యవోల్ గ్రామంలో మధ్య తరగతి రైతు కుటుంబంలో 6వ సంతానంగా 1957 జులై 4 తేదీన జన్మించాడు. విజయవాడలో ఆయుర్వేధ మెడికల్ కాలేజీలో చదువుతూ ఆర్ ఎస్ యూ లో చేరి విప్లవ బాట పట్టి 1981లో పూర్తికాలం కార్యకర్తగా తన కృషిని మొదలు పెట్టాడు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ, అటవీ ప్రాంతాలలో పని చేస్తూ 1997లో రాష్ట్ర కమిటీ సభ్యుని స్థాయికి ఎదిగాడు. 2001 ఏఓబీ స్పెషల్ జోన్ ఏర్పడినప్పుడు అక్కడకి బదిలీ అయి సెక్రెటరీయేట్ మెంబర్ గా, ఏఓబీ సెక్రెటరీగా తన సేవలు అందించాడు. 2004లో ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వంతో మావోయిస్టు పార్టీ చర్చలు జరిపినప్పుడు సుధాకర్ పేరుతో మావోయిస్టు పార్టీ ఏఓబీ ప్రతినిధిగా పాల్గొన్నాడు. 2009 నుండి అమరుడు అయ్యే వరకు క్రాంతి పత్రిక సంపాదికుడుగా, రాజకీయ గురువుగా తన సేవలను అందించాడు.జూన్ 6వ తేదీన పెద్దకాక్లేర్ గ్రామ సమీపంలో ఉన్న మరొక దళంపై శత్రువు బలగాలు దాడిచేసినప్పుడు వారితో పోరాడుతూ కామ్రేడ్ భాస్కర్ అమరుడయినాడు. కామ్రేడ్ భాస్కర్ పేద రైతాంగ దళిత కుటుంబంలో పుట్టిపెరిగాడు. ఇంటర్మీడియేట్ చదువుతూ ఆర్ఎస్ యూలో పనిచేసాడు. 1995లో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలోకి భర్తీ అయి, ఉమ్మడి అదిలాబాద్ ప్లాటూన్ లో పనిచేసాడు. ఉమ్మడి అదిలాబాద్ డివిజన్ కమిటీ డీవీసీఎం గా పనిచేసాడు. 2015లో రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఎన్నుకోబడ్డాడు. అప్పటి నుండి ఇప్పటి వరకు కొమరం భీం-మంచిర్యాల డివిజన్ కమిటీ కార్యదర్శిగా ఉంటూ తన బాధ్యతలను నిర్వహిస్తూ అమరుడయినాడు.జూన్ 6, 7 తేదీ లలో కామ్రేడ్ రైనీ (నేషనల్ పార్క్ ఏరియా కమిటీ సభ్యురాలు) అనారోగ్య కారణంగా ఇరుపగుట్ట గ్రామంలో నిరాయుధంగా ఉన్నప్పుడు పోలీసులు పట్టుకొని హింసించి హత్య చేసారు. కొమరంభీం- మంచిర్యాల డివిజన్ కి చెందిన సభ్యులు కామ్రేడ్ సంతోష్ (భాస్కర్ గార్డ్), కామ్రేడ్ రజని, నేషనల్ పార్క్ ఏరియా 2 పీఎల్ సభ్యుడు కామ్రేడ్ లాల్సూ, కుడియం మహేష్(ఇరుపగుట్ట గ్రామస్తుడు) లను పట్టుకొని హత్య చేసారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకవైపు వరుస దాడులు చేస్తూ మావోయిస్టు పార్టీ నాయకత్వాన్ని చంపుతూ, మరొక వైపు శాంతి చర్చల నాటకం ఆడుతుంది. గతంలో చర్చల ప్రతినిధిగా వచ్చిన కామ్రేడ్ సుధాకర్ ను కూడా చంపింది. ప్రభుత్వం చేస్తున్న బూటకపు చర్చల నాటకాన్ని ఎండగడుతూ, కగార్ దాడులను వ్యతిరేకిస్తూ జూన్ 20వ తేదీన ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాలలో బందును పాటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పిలుపునిచ్చారు. ??

## నాంపల్లి బాలికల హాస్టల్ పునః ప్రారంభం

**నాంపల్లి జూన్ 15(తెలంగాణ వాణి ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న మండల కేంద్ర పట్టణమైన నాంపల్లిలోని ఎస్సీ బాలికల హాస్టల్ ను పునః ప్రారంభిస్తున్నారు.జూన్ 18 బుధవారం రోజు ఉదయం 11 గంటలకు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులచే వసతి గృహం తిరిగి ప్రారంభిస్తున్నందుకు ముఖ్యంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక ఆర్డిఓ నాంపల్లి తహశీల్దార్ ప్రత్యేక కృతజ్ఞతలు ముఖ్యంగా తల్లిదండ్రులు తమ బిడ్డలను అన్ని వసతులు కలిగిన నాంపల్లి బాలికల హాస్టల్లో చేర్పించాలని మనవి. హాస్టల్లో అడ్మిషన్లు ప్రారంభం అయినందున తల్లిదండ్రులు తమ పిల్లలకు సంబంధించిన కులం, ఆదాయం సర్టిఫికెట్లను మీ సేవ కేంద్రాల ద్వారా తీసు కొని మీ పిల్లలు చదువుతున్న పాఠశాలల హెడ్మాస్టర్ల చే దరఖాస్తులను నింపుకొని ఎస్సీ బాలికల హాస్టల్ లో అందజేయగలరు.వసతి గృహంలో ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ, ఓసి , జనరల్ కేటగిరీలకు రిజర్వేషన్ల ఆధారంగా అడ్మిషన్లు ఉంటాయి.వసతి గృహంలో అడ్మిషన్లు పొందడానికి మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 2025 -26 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం చేస్తున్నవారు అర్హులు,ప్రభుత్వ పాఠశాలలతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే అనుమతి పొందిన ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు కూడా బాలికల వసతి గృహంలో ప్రవేశం పొందే అవకాశం ఉంది.హాస్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలో పనిచేసే వివిధ శాఖల అధికారులు, తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీలు, తాజా మాజీ జడ్పిటిసి, తాజా మాజీ ఎంపీపీ, తాజా మాజీ వైస్ ఎంపీపీ, తాజా మాజీ వార్డ్ మెంబర్లు, తాజా మాజీ ఉపసర్పంచ్లు, సింగిల్ విండో చైర్మన్, పిఎసిఎస్ డైరెక్టర్లు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యావంతులు, వ్యాపారవేత్తలు, మేధావులు, ప్రింట్%డ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు నాంపల్లి బాలికల హాస్టల్ పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు

# EDITORIAL



## విమానయాన రంగం పురోగమించాలి

అహ్మదాబాద్ విమాన దుర్ఘటన నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ప్రధానంగా సాంకేతికంగా మరింత నైపుణ్య సాధించాలి. విమానయాన రంగంలో నైపుణ్యాలకు పెద్దపీట వేయాలి.విమనాలు బయలుదేరే ముందు కనీసం దాని సామర్థ్యం, లోపాలను పరిశీలించి ఓకే చేసిన తరవాతనే ప్రయాణానికి అనుమతి ఇవ్వాలి. ఇప్పటి వరకు అలాగే జరుగుతున్నా తాజా ఘటనతో లోపాలను వెలికి తీయాలి. అలాగే ఎయిరిండియా విమానం కూలడానికి రెండు ఇంజిన్లు ఫెయిల్ అయ్యాయని అంటున్నారు. అది ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చిందని అంటున్నారు. అలాంటప్పుడు ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై లోతుగా విశ్లేషణ చేయాలి. ఇకపోతే విమానయానరంగ నిపుణులను తయారు చేసుకునే అవసరం ఇప్పుడు వచ్చింది. ఈ రంగంలో ఇంజనీర్లయిన నిపుణుల కొరత ఉన్నట్లు తెలుస్తోంది. 146 కోట్లు ఉన్న దేశ జనాభాకు తగ్గట్లుగా ఇప్పటికీ విమానాలు లేవు. ఉన్నకొద్ది విమానాలు సామాన్యుల అవసరానికి అనుగుణంగా లేవు. ఇంకా విమానాశ్రయాలు నిర్మించాల్సి ఉంది. స్పీడ్ యుగంలో ప్రజలకు విమానయాన ప్రయాణం అందుబాటులోకి రావాలి. నాణ్యమైన సేవలు అందించేలా ఈ రంగాన్ని తీర్చిదిద్దాలి. ఇవన్నీ తర్కిస్తూ...తాజా ప్రమాద ఘటనపై విశ్లేషణ చేయాలి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో చర్చించాలి. ఈ ఘటన ఎందుకిలా జరిగిందో లోతుగా అధ్యయనం చేయాలి. నిజానికి అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన ఒళ్ళు జలదరింపచేస్తోంది. ఆ పెనువిషాదం గుండెలను పిండేస్తున్నది. వందల కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. ఎందరో కలలను చిదిమేసింది. ఎయిరిండియా తప్పిదానికి వందలాది ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. అలవోకగా సముద్రాలను అధిగమించి, సునాయాసంగా వేలాదికిలోమీటర్లు దూసుకుపోవాల్సిన ఈ విమానం నేలకూలడంతో బతుకలు ఛిద్రం అయ్యాయి. నిత్యం వదదలాది విమానాలు క్షేమంగా గమ్యం చేరుస్తున్నాయి. వేలాది మంది తమ గమ్యాన్ని చేరుకుంటున్నారు. ఇలా ఎన్నో కలలతో తమ గమ్యానికి చేరుకుంటామన్న వారి జీవితాలు బుగ్గిగా మారాయి. ఎన్నో ఆశలు, ఆశయాలతో బయలుదేరిన వారంతా అర్థంతరంగా జీవితం చాలించారు. ఇందులో మరో విషాదమేమంటే ఏమీ తెలియని వైద్యవిద్యార్థులు భోజనానికి కూర్చున్న సమయంలో అనుకోని ప్రమాదం పిడుగులా దూసుకువచ్చిపడింది. దీంతో దాదాపు 33మంది మృతి చెందారని అంటున్నారు. నిజంగా వీరికోసం ఎందరో తల్లదండ్రులు కలలుకన్నారు. ఈ ప్రమాంతో ఇప్పటి వరకు 274మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు ఇంకా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరంతా అతివిషాదంగా తమ జీవితాన్ని ముగించాల్సివచ్చింది. మహాశక్తిమంతమైన ఇంజన్లు కలిగిన , అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు ఉన్న టాటాలు నడుపుతున్న విమానం లండన్‌లో నిక్షేపంగా దిగడానికి బదులు వందల అడుగులు లేవకుండానే కూలిన ఘటన మనకు గుణపాఠం కావాలి. మొత్తం విమానయాన రంగాన్ని ఆత్మపరిశీలనచేసుకోవాలి. విమనాల ఉత్పత్తి మొదలు సాంకేతకిత వరకు అన్నీ సమగ్ర అధ్యయనం చేయాలి. మాటలకు అందని మహావిషాదం ఇది. పట్టుమని తొమ్మిదివందల అడుగులు కూడా లేవలేక విమానం కుప్పకూలింది. విమాన ప్రమాదాల్లో సగానికి పైగా టేకాఫ్, లాండింగ్ సందర్భాల్లోనే జరుగుతాయి. తొలుత పక్షి ఢీకొన్నదేమోనన్న అనుమానాలూ ఉన్నాయి. టేకాఫ్ సక్రమంగా జరగలేదని, అందుకు తగినంత శక్తి సమకూరలేదని అర్థమవుతూనే ఉంది. ట్యాంక్ నిండా ఇంధనం ఉన్నా, సరఫరా వ్యవస్థల్లో లోపం ఉంటే, ఇంధనం సరిగా చేరక ఇంజన్ విఫలమవుతుంది. ఇంజన్ మీద అత్యంత భారం పడే టేకాఫ్ సందర్భం పైలట్ల నైపుణ్యానికీ, అనుభవానికీ కూడా ఓ విషమపరీక్ష. నిండుగా ఉన్న ఇంధనం నిక్షేపంగా గమ్యానికి చేర్చాల్సింది పోయి విమానం మొత్తం క్షణాల్లో భగ్గున మండేలా తోడ్పడింది. ఆ విమానం వైద్యవిద్యార్థుల హాస్టల్ మీద పడి, అనేక మంది ప్రాణాలు తీసింది. సమగ్ర పరీక్షలు చేయనిదే, ప్రయాణానికి నూరుశాతం అర్హమైనదని నిర్ధారణ కానిదే ఏ విమానమూ గాలిలోకి ఎగరదు. అత్యంత అనుభవజ్ఞులైన పైలట్, కోపైలట్‌కు ఏ మాత్రం అనుమానం కలిగినా ఈ ప్రయాణానికి అంగీకరించేవారే కాదు. ఇంతటి ఘోర ప్రమాదం జరిగిన తరువాత, మొత్తంగా బోయింగ్‌మీద, ప్రత్యేకించి ఈ తరహా విమానాలమీద అనుమానాలు ప్రచారంలోకి రావడం సహజం. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఈ విమానాలు నిక్షేపంగా తిరుగుతున్నాయి. ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన సందర్భంలో టాటా సంస్థకు సంక్రమించిన విమానాల్లో కొన్నింటికి కాలం చెల్లడంతో వాటి ఆధునీకీకరణ కూడా సాగుతోందని అంటారు. గత నెలలోనే నాలుగు వందల మిలియన్ డాలర్ల వ్యయంతో అది మలిదశ కార్యక్రమానికి నడుంబిగించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన విమానాల సంపూర్ణ ప్రక్షాళనకు సిద్ధపడక తప్పదు. విమానాల ఆధునికీకరణకు సంబంధించి దేశీయ విమానయాన సంస్థలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకొని వాటి తరఫున విదేశాలతో వ్యవహరించడం అవసరం. సాంకేతిక వైఫల్యాల నుంచి మానవ నిర్లక్ష్యం వరకూ ఈ ప్రమాదానికి దోహదం చేసిన అంశాలన్నింటినీ నిక్కచ్చిగా గుర్తించి, కఠినమైన చర్యలను చేపట్టడంతో పాటు, సరైన పరిష్కారాలను సాధించడం అవసరం. దేశీయంగా విమాన సాంకేతికతను బలోపేతం చేసుకోవాల్సిన అసవరం కూడా ఏర్పడింది. మనదశంలో ఐఐటిలు మొదలు అనేక ఇంజనీరింగ్ కాలజీల్లో చదువుతున్న లక్షల మంది యువ విద్యార్థుల్లో విమానరంగ విద్యపై శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అలాంటి కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ రకంగా విద్యకు, ఉపాధికి లంకె వేసి దేశీయంగా విమానయాన రంగాన్ని బలోపేతం చేయాలి. మరిన్ని విమానాశ్రయాలను నిర్మించాలి. ప్రమాదాలపై తక్షణం అధ్యయనం చేయాలి. వాటిని ఆచరించి ముమ్ముందు అలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే మనం సమర్థంగా ముందుకు సాగగలం.



## జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో

# ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**-భారీ ఎత్తున రక్తదాన శిబిరం**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్**



ఖమ్మం బ్యూరో,జూన్-15(తెలాంగాణ వాణి)

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయ కులు పులిపాటి వెంకయ్య మరియు శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ రక్తదాన కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్ మరియు సుమారు 30 మంది యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేసినారు.అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా ఐ యన్ టి యు సి అద్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్ కుమార్, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ , మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి,మిఠాయిలు పంచి సంబురాలు చేసినారు.అనంతరం వారు మాట్లాడుతూ....ప్రజా నాయకులు బడుగు బలహీన వర్గాల అబివృద్ధి ప్రదాత భట్టి విక్రమార్క అని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపనే ధ్యేయంగా ఆహర్నిశలు శ్రమిస్తున్న శ్రామికుడు భట్టి విక్రమార్క అని కొనియాడారు.పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో రాజ కీయంగా ఒక కొత్త ఒరవడిని సృష్టించి పేద ప్రజలకు ధైర్యం కల్పించిన భట్టి విక్రమార్క నిత్యం చెరగని చిరునవ్వుతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు శ్రేణులతో కలిసి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్,మద్దినేని రమేష్,నూకరపు వేంకటేశ్వరరావు, కమతం రామకృష్ణ, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్య నారాయణ, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, మాజి యం పి టి సి నల్లమోతు లక్ష్మయ్య,యూసఫ్, రజ్జీ,మహమూద్, మున్నా, జహీర్ భాయ్, సాదే శంకర్, యాసబోయిన శ్రీశైలం, బెజ్జం గంగాధర్, జాని, గోపాల్ , ముజా హిద్దీన్, రమణ, విప్లవ కుమార్ పటేల్, గడ్డం వెంక టయ్య, చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప,ఊరుకొండ చంద్రిక, భవాని, నీలవేణి, బలుసు లక్ష్మీ, సుగుణ, కె సుగుణ, నీలవేణి,నల్లమోతు రవి, జ్యోతి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు

# బంగారు భవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం కృషి



**-ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల అడుగులు**

**-అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు**

**-విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత**

**-రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**మంచిర్యాల,జూన్ 15 (తెలంగాణ వాణి):**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని మందమర్రి మండలం సండ్రన్ పల్లి గ్రామంలోని కె. ఆర్. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సంవత్సరానికి 3 వేల 500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సొంత ఇంటి స్థలం కలిగి ఉండి అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఉచితంగా ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాలలో 15 వేల ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ది పొందే లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు గజములలోపు ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో 5 లక్షల రూపాయల పరిమితి ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం 50 వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంతో పాటు విద్యార్థుల కొరకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయరంగ అభివృద్ధిలో భాగంగా గతంతో పోలిస్తే 70 శాతం అధికంగా పంట ఉత్పత్తి జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రత్యేక ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం వినియోగదారులకు అందించడం జరుగుతుందని, ఇసుక అక్రమ రవాణా నిరోధించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలోని పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రజా సంక్షేమంలో భాగంగా 6 గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టే సంక్షేమ అభివృద్ధి, పథకాల అమలులో అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను అర్హత గల నిరుపేద లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తలపెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలల నుండి 2 వేల 500 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, విద్యుత్, ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలలో చదివేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాలు అభివృద్ధిలో భాగంగా 2 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రెసిడెన్షియల్ పాఠశాలల అభివృద్ధికి ఎస్ టి. పి. పి., సి. ఎస్. ఆర్. క్రింద 6.1 కోట్ల రూపాయలు, అమ్మ పాఠశాల కొరకు 10 కోట్ల రూపాయలతో పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వ వైద్యశాలలను అభివృద్ధి చేయడంలో భాగంగా భీమారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చెన్నూర్ లో బస్తీ దవాఖానా లతో పాటు ఆరోగ్య ఉప కేంద్రాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైజింగ్ తెలంగాణ 2047 కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వర్క్ ఫోర్స్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మందమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలతో పాటు అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేసి అధునాతన వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అర్హత గల అభ్యర్థులకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 419 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. రైతు భీమా పథకం క్రింద 6 మంది లబ్ధిదారుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. మండలంలోని సారంగపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

## త్వరలోనే అధికారిక విధుల్లోకి మంత్రులు

హైదరాబాద్,

తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సచివాలయంలో చాంబర్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ జీఏడీ చాంబర్ల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మంత్రివర్గంలోకి తీసుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్ గదులు కేటాయించగా, మంత్రి వివేక్ వెంకటస్వామికి రెండో అంతస్తులో 20, 21, 22 నంబర్ గదులు లభించాయి. వాకిటి శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28 నంబర్ గదులు కేటాయించారు. ఇప్పుడు చాంబర్లు కేటాయింపుతో వీరు త్వరలోనే తమ శాఖల అధికారిక బాధ్యతలను స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వారికి శాఖల కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ అభివృద్ధి, గిరిజన, మైనారిటీ- సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి సామాజిక రంగాలకు సంబంధించిన కీలక శాఖలు అప్పగించగా, వివేక్ వెంకటస్వామికి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ వంటి పారిశ్రామిక రంగాల శాఖలు లభించాయి. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, క్రీడలు, యువజన సేవల శాఖలు కేటాయించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో వీరికి కేటాయించిన కొత్త కార్యాలయాలు త్వరలో బిజీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త మంత్రులతో కార్యాలయాల్లో కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది.

---------------------

## విమాన ప్రమాద బాధితులకు 25లక్షల తక్షణ సాయం

న్యూఢిల్లీ,

:విమాన ప్రమాద బాధితులకు ఎయిర్ ఇండియా సంస్థ తక్షణ ఆర్థిక సాయం ప్రకటించింది. మధ్యంతర సాయం కింద బాధితులకు రూ.25 లక్షలు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. బాధితులకు గతంలో టాటా సన్స్ ప్రకటించిన రూ. కోటి ఆర్థిక సాయానికి ఇది అదనమని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎయిర్ ఇండియా పోస్టు పెట్టింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తాము అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎయిర్ ఇండియా పేర్కొంది. బాధిత కుటుంబాలకు సాయం కోసం క్షేత్రస్థాయిలో తమ బృందాలు కృషి చేస్తున్నాయని తెలిపింది. ఇందులో భాగంగానే మధ్యంతర ఆర్థిక సాయం ప్రకటించినట్టు- వెల్లడించింది. ప్రమాద ఘటన తమను ఎంతో కలచివేసిందని పేర్కొంది.

------

--------

## బెయిల్ రావడంతో బోరుగడ్డ విడుదల

గుంటూరు,

:రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ జైలు నుంచి విడుదలయ్యారు. అనిల్ పై రాష్ట్రవ్యాప్తంగా 50కిపైగా కేసులు నమోదయ్యాయి. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడంతో గుంటూరు, అనంతపురం జిల్లాలలో బోరుగడ్డపై కేసులు నమోదయ్యాయి. గుంటూరులో చర్చి వివాదంలో కర్లపూడి బాబూప్రకాష్ ను బెదిరించిన ఘటనపై కేసు నమోదు అయ్యింది. గతేడాది అక్టోబర్ లో బోరుగడ్డను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చడంతో రిమాండ్ విధించింది. దీంతో బోరుగడ్డను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అప్పటినుంచి బోరుగడ్డపై నమోదైన కేసులలో పోలీసులు వివిధ కోర్టులలో హాజరుపర్చారు. 2016లో పెదకాకాని సర్వేయర్ మల్లిఖార్జునరావును బెదిరించిన కేసులో గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చెయ్యడంతో గుంటూరు జిల్లా జైలునుంచి బోరుగడ్డ విడుదలయ్యారు.

----

## ఐదో అంతస్థునుంచి దూకి మహిళ ఆత్మహత్య

### కుటుంబకలహాలే కారణమంటున్న పోలీసులు

హైదరాబాద్,

సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఎర్రగడ్డలోని జనప్రియ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న ఓ మహిళ 5వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు- పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో ఈ సంఘటన జరిగింది. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం... ఆత్మహత్య చేసుకున్న మహిళ పేరు కొక్కినీ శ్రావణి (30), ఆమె తిమ్మాపురం, ఏలూరు జిల్లా వాసిగా గుర్తించారు. . కొద్ది నెలల క్రితమే హైదరాబాద్‌కు వలసవచ్చి, జనప్రియ అపార్ట్‌మెంట్‌లో హౌస్ కీపింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నట్టు- తెలుస్తోంది. ఆమెకు రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. కుటుంబ కలహాలే ఆమె ఆత్మహత్యకు కారణమై ఉంటాయని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు- పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ సంఘటనతో అపార్ట్‌మెంట్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

-------

## పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్ ఎన్నిక

మందమర్రి టౌన్ జూన్ 15
(తెలంగాణ వాణి విలేకరి)

మందమర్రి పట్టణం మార్కె ట్ ఏరియా పద్మశాలి సంఘం ఎన్నికలలో భాగం గా ఆదివారం దీపక్ నగర్ పద్మశాలి భవనం లో నిర్వ హించిన ఎన్నికలలో పట్ట ణానికి బత్తుల శ్రీనివాస్ మరోసారి విజయం సాధించి అధ్యక్షుడిగా ఎన్నిక అయ్యారు. సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యం లోజరిగిన ఎన్నికల పక్రియ లో భాగంగా ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంట ల వరకు నిర్వహించిన ఎన్నికలలో మొత్తంగా 470 ఓట్లు ఉండగా, ఎన్ని కల బరిలో బత్తుల శ్రీని వాస్, బత్తుల సతీష్ బాబు, అడిచర్ల నాగేందర్ లు అధ్యక్ష పోటీలో నిలిచా రు. సాయంత్రం ఐదు గంటలకు సంఘం కమిటీ సభ్యులు ఓట్లను లెక్కించ గా పోలైన మొత్తం 392 ఓట్లు కాగా,బత్తుల శ్రీని వాస్ 262 ఓట్లతో మొద టి స్థానం లో నిలువగా బత్తుల సతీష్ బాబు 114 ఓట్లతో రెండవ స్థానం, నాగేందర్ 11 ఓట్లతో మూడవ స్థానం లో నిలు వడం తో బత్తుల శ్రీనివాస్ 262 ఓట్లతో మరోసారి సంఘం అధక్షుడిగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా పలువురు కుల సభ్యులు, సన్నిహితులు బత్తుల శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు. మరోసారి నాపై నమ్మకం తో అధిక మెజార్టీ తో అధ్యక్షుడిగా గెలిపిం చిన కుల భాందవుల నమ్మకాన్ని వమ్ము చేయ కుండా సంఘం బలోపేతం కోసం సభ్యుల సంక్షేమం కోసం పాటు పడతానని అన్నారు. ఈ సందర్భంగా కుల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

లక్షెట్టిపేట, జూన్15(తెలంగాణ వాణి)

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని జిల్లా ఆర్టీఏ మెంబెర్ అంకతి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని వెంకట్రావ్ పేట్ గ్రామంలో 100 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా అధికారంలో ఉన్నటువంటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పేదలకు డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదన్నారు.రాష్ట్రాన్ని అప్పుల ఊభిలో నింపి కేసీఆర్ కుటుంబం మాత్రం ఆస్తులు సంపాదించుకున్నారన్నారు. పేదలను మరింత పేదలుగా చేసిన ఘనత బీ ఆర్ ఎస్ ప్రభుత్వానికే దక్కిందని మండిపడ్డారు.రాష్ట్రంలో సీ ఏం రేవంత్ రెడ్డి,నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావులు ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పనులు చేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. అనంతరం ప్రతి లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు, మండల అధ్యక్షులు పింగళి రమేష్,నాయకులు పూర్ణ చందర్ రావు, ఆరీఫ్, అశోక్, రవీందర్ రావు, బుచ్చయ్య,సుమన్, సురేష్, సత్తయ్య, మధు, ప్రసాద్, రాజ్ కుమార్, రాజయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక ఫోకస్

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సేవలపై హర్షం

**కరీంనగర్ బ్యూరో, సిరిసిల్ల ప్రతినిధి,**



జూన్ 15 (తెలంగాణ వాణి)

పేద ప్రజల విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి, పై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే... ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా, పకడ్బందీగా సమర్థవంతమైన పాలనను రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. సహజ వనరుల అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేస్తూ అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తున్నారు... అన్ని రంగాలపై దృష్టి సారిస్తూ పాలనలో తనదైన ముద్ర వేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఏడాది పాలనపై స్పెషల్ స్టోరీ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ... లక్ష్యం వైపు స్పష్టత ఇస్తూ... జిల్లాలో పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్య, వైద్య వ్యవస్థల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ... పాఠాలు బోధిస్తూ...జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ... పాఠాలు బోధిస్తూ... విద్యాలయాల్లో వసతులు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్సు, మ్యాథ్స్, ఇంగ్లీష్ తదితర పాఠాలు బోధిస్తూ.. వారిని వివిధ ప్రశ్నలు అడుగుతూ ప్రోత్సహిస్తున్నారు. లక్ష్యం వైపు స్పష్టతను ఇస్తూ భవిష్యత్ ప్రణాళికపై మార్గదర్శిగా నిలుస్తున్నారు.

**విద్యార్థుల విద్యా బోధన పై ప్రత్యేక శ్రద్ధ....**

పదో తరగతి విద్యార్థులపై శ్రద్ధ పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహించారు. జిల్లాకు ఇటీవల రాష్ట్ర స్థాయిలో ఐదో ర్యాంకు వచ్చింది. అలాగే కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ విద్యార్థులకు 6వ తరగతి నుంచి 12 వ తరగతుల వారికి అన్ అకాడమీ ద్వారా ఐఐటీ, జేఈఈ, నీట్ తదితర పోటీ పరీక్షల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్నారు. గత ఏడాది 3,269 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో అధునాతన సౌకర్యాలు కల్పిస్తూ...జిల్లాలోని 486 ప్రభుత్వ పాఠశాలల్లో ఐసీటీ ల్యాబ్ సౌకర్యం కల్పిస్తూ డిజిటల్ మాధ్యమంలో బోధనను అందిస్తున్నది. ఆయా విద్య సంస్థల్లో ఉన్నత విద్య ప్రమాణాలు కొనసాగేలా ఔట్ సోర్సింగ్ కింద టీచర్ల నియామకానికి అభ్యర్థులను కలెక్టర్ స్వయంగా ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేశారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి, దంత పరీక్షలు నిర్వహణ అవసరమైన వారికి దంత చికిత్స, కంటి అద్దాలు పంపిణీ చేయించారు. స్త్రీ, శిశు, వృద్ధుల సంక్షేమానికి పటిష్ట చర్యలు... పేద విద్యార్థులకు ఆర్థిక భరోసా...అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేస్తూ పిల్లలు, గర్భి ణులు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. కుటుంబంలో నిరాదరణకు గురైన వృద్ధులకు మండేపల్లిలోని వృద్ధాశ్రమంలో ఆశ్రయాన్ని కల్పిస్తున్నారు. అలాగే వీర్నపల్లి మండలం గోనె నాయక్ తండాకి చెందిన బదావత్ మధులత ఐఐటీ చదువు నిమిత్తం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ కింద 1 లక్షా 52 వేల రూపాయలు అందజేశారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లికి చెందిన దోమకొండ లహరి అనే బధిర విద్యార్థినికి ఉన్నత చదువుల నిమిత్తం లక్షా 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

**ప్రభుత్వ వైద్య సేవలపై ఫోన్ లో ఆరా...**

జిల్లాకేంద్రం సిరిసిల్లలోని జిల్లా కేంద్ర దవాఖాన, వేములవాడ ఏరియా దవాఖాన, అన్ని మండలాల్లోని పీహెచ్సీలు, సీహెచ్సీలు క్రమం తప్పకుండా ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఆసుపత్రి ఆవరణ, లోపల పారిశుధ్య చర్యలు, మందులు, వ్యాక్సిన్ల నిల్వలు, ఓపీ, ఇన్ పేషెంట్ వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలు తెలుసుకొని వారితో కలెక్టర్ సెల్ ఫోన్లో మాట్లాడి, వైద్యం అందిస్తున్న తీరు, మందుల పంపిణీపై ఆరా తీస్తున్నారు. ఆయా దవాఖానల్లో ఉన్నత విద్య ప్రమాణాలు కొనసాగేలా కాంట్రాక్టు కింద డాక్టర్లు, వైద్య సిబ్బంది నియామకానికి అభ్యర్థులను కలెక్టర్ స్వయంగా ఇంటర్వ్యూ చేసి అర్హులను ఎంపిక చేశారు.

**ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పన...**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి ఆవరణలో సీసీ రోడ్లు, సీసీ కెమెరాలు ఆయా ఎమర్జెన్సీ, ఇతర విభాగాల్లో ఆధునీకరణ పనులు పూర్తి చేసి, నూతన బోర్ వెల్ వేయించడం జరిగింది. వసతులు మెరుగు పరిచేందుకు, వైద్య ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారు. దాదాపు రూ. 22 లక్షలతో ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట సీహెచ్ సీల్లో గదుల మరమత్తు, విద్యుత్, సీసీ కెమెరాలు, జెనరేటర్ తదితర సౌక ర్యాలు కల్పించే పనులు చేయిస్తున్నారు.

**పేదల వైద్యానికి భరోసా...**
**వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ....**

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన చిన్నారి నయనశ్రీ క్యాన్సర్ తో బాధపడుతున్న నేపథ్యంలో 10 లక్షల రూపాయలు, అలాగే సిరిసిల్లలోని గణేష్ నగర్ కు చెందిన కోడం హరికిషన్ కొడుకు బోన్ క్యాన్సర్ తో బాధపడుతూ వైద్యానికి ఆర్థిక సహాయం కోసం సంప్రదించగా లక్షా 42 వేల రూపాయలు, ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన బొల్లె శ్రీనివాస్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్యానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కు అందజేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి దోహదం... చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పిస్తూ....సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ స్థితిగతులు, ఆర్డర్లపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ వారి సమస్యలు ఎప్పటి కప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి మరియు చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పిస్తూ వారికి ఆర్థిక అభివృద్ధి కి దోహదపడుతున్నారు. వేములవాడలో యారన్ డిపో మంజూరుకు ప్రత్యేక చొరవ చూపి విజయవంతంగా కొనసాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. పేదలకు ఆర్థిక సహాయం, మనోధైర్యం కల్పిస్తూ... ఆపదలో ఉన్నవారికి మానవత్వంతో అండగా నిలుస్తూ...సిరిసిల్లకు చెందిన నిరుపేద మహిళ గాజుల అఖిల ఉపాధి, కుటుంబ పోషణ నిమిత్తం జూకి కుట్టు మిషన్, అగ్ని ప్రమాదం సంభవించి, ఇల్లు కాలిపోయిన పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్య, ఆర్థిక కారణాలతో ఇబ్బందులు పడుతున్న వృద్ధ దంపతులకు ఆర్థిక చేయూత. అధికారిక పర్యటనలో ప్రమాదాలకు గురైన క్షత గాత్రులను, మతిస్థిమితం కోల్పోయిన అభాగ్యులను మానవత్వంతో వారికి అవసరమైన సహాయం అందిస్తూ ఆపదలో ఉన్న వారికి మనోధైర్యం ఇస్తూ అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు.

**ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ విస్తరణ పనులు...**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణతోపాటు పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిచే శంకుస్థాపన చేయించారు. వేములవాడలో రోడ్డు విస్తరణపై దృష్టి సారించి భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందచేశారు.ప్రణాళిక బద్ధంగా పనులు వేగంగా చేపట్టేలా ముందుకు వెళుతున్నారు. ఇటీవల శివరాత్రి వేడుకలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా ముగిసేలా అధికారులతో ప్రణాళిక ప్రకారం పనులు చేయించారు.

**గోశాలలోని కోడెల సంరక్షణలో తన వంతు కృషి....**

తిప్పాపూర్ గోశాలలో అనారోగ్యానికి గురైన కొడెలకు పశుసంవర్ధక శాఖ వైద్య బృందంతో చికిత్స అందిస్తూ...వాటి సంరక్షణకు అన్ని చర్యలు దగ్గరుండి చేపడుతున్నారు. అర్హులైన రైతులకు మాత్రమే కోడెలు పంపిణీ చేయించేలా పకడ్బందీ ప్రణాళిక అమలు చేసి స్వయంగా పంపిణీ కార్యక్రమం లో పాల్గొని కోడెలను వ్యవసాయానికే వినియోగించాలని సూచిస్తున్నారు.

**విధుల్లో నిర్లక్ష్యం...**
**అవినీతి అధికారులపై కఠిన చర్యలు...**

విధుల్లో నిర్లక్ష్యం వహించిన, అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటూ పరిపాలనాపరమైన సంస్కరణలు తీసుకువస్తూ ప్రభుత్వ సేవలను క్రమ శిక్షణతో సకాలంలో ప్రజలకు అందిస్తున్నారు. వివిధ దినపత్రికల్లో రోజు ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై సంబంధిత అధికారుల నుంచి రిజైన్డర్స్ క్రమం తప్పకుండా తెప్పించి ఆ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నారు.

**ప్రభుత్వ భూములకు రక్షణ...సహజ వనరుల సంరక్షణ...**

ప్రభుత్వ భూములను ఆక్రమించిన వందలాది ఎకరాలను ఆక్రమణదారుల నుండి స్వాధీనం చేసుకొని, ప్రభుత్వ భూములకు రక్షణగా నిలిచారు. ఇసుక, మట్టి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అక్రమ లే ఔట్లకు అడ్డుకట్ట వేశారు. సిరిసిల్లలోని వివిధ వాణిజ్య సముదాయాలకు కాలం చెల్లిన ట్రేడ్ లైసెన్సులు జరిమానాలు విధించి తిరిగి జారీ చేయిస్తున్నారు.

**దివ్యాంగులకు దివ్యమైన**
**ఉపాధితో వారి జీవితాల్లో వెలుగులు నింపారు...**

దివ్యాంగులకు పెట్రోల్ పంపు నిర్వహణ బాధ్యతలు అప్పగించి 24 మందికి ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. విజయవంతంగా కొనసాగేలా పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అర్హులైన దివ్యాంగులకు ఎప్పటి కప్పుడు ఉపకరణాలు తక్షణమే పంపిణీ చేయిస్తున్నారు.

**ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి...**
**పరిష్కారానికి ఆదేశిస్తూ.....**

ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి నిర్వహణతో పాటు, ప్రతి దినము కార్యాలయ పని దినాల్లో వివిధ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తు మరికొన్ని తక్షణమే స్వయంగా పరిష్కరిస్తున్నారు.

**ప్రజా ప్రభుత్వం కార్యక్రమాలను**
**విజయవంతముగా నిర్వహిస్తూ...**

ప్రజాపాలన -ప్రజావిజయోత్సవాల ఘనంగా చేపట్టారు. భూ భారతి, నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం పై అన్ని మండల కేంద్రాల్లో విజయవంతంగా అవగాహన సదస్సుల నిర్వహింపజేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మరియు మెడికల్ కాలేజీ లలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా క్యాంటీన్లు ప్రారంభం.. విజయవంతంగా నిర్వహణ.. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సిరిసిల్లలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అర్హులైన పేదవారికి పారదర్శకంగా అందజేత...రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను రికార్డు స్థాయిలో పారదర్శకంగా అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పంపిణీ చేసి, నిర్మాణాలు త్వరగా చేపట్టేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. పైరవీలు, అవినీతికి ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పేదవారు తమ సొంత ఇంటి కల నెరవేరుస్తున్న కలెక్టర్ కు లబ్ధిదారులు ఇటీవల కలెక్టరేట్ కు వచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు.

**ముందస్తు ప్రణాళికతో... ఇబ్బందులు దూరం....**

జిల్లాలో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళికతో ముందస్తు చర్యలు చేయించారు. ఎక్కడా ఇబ్బందులు రాకుండా అధికార యంత్రాంగంతో పనులు చేపట్టారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులతో నిత్యం పనులు చేయిస్తూ.. ఆకస్మిక తనిఖీలో పరిశీలిస్తున్నారు.

**మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో....**

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని ఎనిమిది స్వశక్తి సంఘాలకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ కేంద్రాల మంజూరు పత్రాల పంపిణీ చేశారు. జిల్లాలోని మహిళా సంఘాలకు 190 ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపు, విజయవంతంగా కొనుగోళ్లు పూర్తి చేసేలా ప్రణాళిక అమలు చేశారు. దాదాపు రూ. 7 కోట్ల కమీషన్ వారికి దక్కనుంది. పలువురు క్యాంటీన్లు, ఇతర ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయించారు. తమకు మేలు చేకూరేలా చర్యలు తీసుకుంటున్న కలెక్టర్ కు మహిళా సంఘాల ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, రైతులకు విత్తనాలు, టీ ప్రైడ్ లబ్దిదారులకు మంజూరు పత్రాలు, మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. ఎస్.హెచ్.జి. సభ్యులకు పెట్రోల్ బంకులు, రైస్ మిల్లుల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు.

**మంత్రుల నుంచి ప్రశంసలు అందుకుంటూ...**

రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన, ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా ఉమ్మడి జిల్లా ఇన్ చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో నిరంతరం సమన్వయం చేసుకుంటూ వారి ప్రశంసలు అందుకుంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్.















తెలంగాణ వాణి
సోమవారం 16 జూన్ 2025

# సొంత డబ్బులతో రోడ్డు మీద గుంతలు పూడ్చివేత!



రా జపేట జూన్: 15(తెలంగాణ వాణి విలేకరి)

కొంతకాలం నుండి చల్లూరు చెరువు కట్టమీద గుంతలు పొట్టిమర్రి నుండి చల్లూరు వరకు చాలా చోట్ల రోడ్డు పైన గుంతలు పడి ఉండడంతో గ్రామ ప్రజలు రాత్రి వేళల్లో ఇబ్బంది పడుతూ చాలాసార్లు కొంతమంది వాహనదారులు కిందపడడంతో దెబ్బలు తగలడంతో అది చూసికాంగ్రెస్ పార్టీ ఓబీసీఎల్ రాజాపేట మండల అధ్యక్షులు బొంత సుధాకర్ సొంత ఖర్చులతో రోడ్డుపై ఉండే గుంతలు పూడ్చారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ బడే ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమ గాని బాల్ నరసయ్య మునిగడప కనకయ్య చెక్కురి గౌరయ్య గంగు రాజిరెడ్డి చాగ నవీన్ బొడ్డు సురేష్ కొండపాక మధు గుంటి నరేష్ గ్రామ ప్రజలు గంగు జలంధర్రెడ్డి బైకన్ బీరప్ప పోతరాజు మల్లేశం గుమ్మల ప్రభాకర్ ఆముదాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చాడ శ్రీధర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రెడ్డి సంఘ నాయకులు



చిగురుమామిడి జూన్ 15 ( తెలంగాణ వాణి విలేఖరి )

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,రేకొండ గ్రామానికి చెందిన చాడ శ్రీధర్ రెడ్డి మాతృమూర్తి చాడ శోభ గత నాలుగు రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని రెడ్డి ఐక్యవేదిక చిగురుమామిడి మండల నాయకులు పరామర్శించడం జరిగింది, ఈ పరామర్శ కార్యక్రమంలో చిగురుమామిడి మండలం రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి జిల్లా రెడ్డి ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి మండల రెడ్డి ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ కాంతాల మహిపాల్ రెడ్డి ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి సీనియర్ రెడ్డి సంఘం నాయకులు పూల లచ్చిరెడ్డి జంగా రాజిరెడ్డి ఇంద్రసేనారెడ్డి వెలమ రెడ్డి సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గద్దర్ ఫిలిమ్స్ అవార్డు పొందిన రేణు శ్రీ!




రాజాపేట జూన్: 15(తెలంగాణ వాణి విలేఖరి)

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల గ్రామానికి చెందిన సామల సురేష్-వాణి ల కుమార్తె చిరంజీవి సామల రేణుశ్రీ శనివారం సాయంత్రం హైదరాబాదు హైటెక్స్ లో తెలంగాణ గద్దర్ ఫిలిమ్స్ ప్రధాన అవార్డు2014- 2024 సందర్భంగా పేరిణి నృత్యం గ్రూపు నిర్వహించినారు. నృత్య ప్రదర్శనలో కుమారి రేణుశ్రీ అత్యద్భుతంగా చేసిన పేరిణి నృత్యం అందరిని ఆకట్టుకుంది అలరించింది. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సినీ గ్రాఫి శాఖ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి హైదరాబాద్ కలెక్టర్ టిఎఫ్డిసి చైర్మన్ దిల్ రాజా సినిమా హీరో బాలకృష్ణ మురళీమోహన్ అల్లు అర్జున్ హీరోనిలు జయసుధ జయప్రద సుహాసినిసింగర్ కోటి మంగ్లీ సుమ శ్రీముఖిడైరెక్టర్లు రైటర్లు మాస్టర్ పేరుమండ్ల సంతోష్ కుమార్ రేణు శ్రీ తల్లిదండ్రులు సామల సురేష్ వాణి శ్రీమన్నారాయణలు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు నష్ట పరిహార చెక్కుల పంపిణీ.



సిరిసిల్ల, జూన్ 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)

వేములవాడ పట్టణంలో ఆలయ రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఆదివారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడలోని 20 మందికి చెక్కులు అందజేశారు. ఇప్పటిదాకా మొత్తం 70 మందికి చెక్కులు అందజేసినట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్.డి.సి. రాధాబాయి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన కరీంనగర్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.



కరీంనగర్ జూన్ 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్. మంత్రి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. పలు అంశాలపై ఇరువురు చర్చించారు.

# బట్టివిక్రమార్క కరీంనగర ఘనంగా జన్మదిన వేడుకలు.

## - కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన సుడా చైర్మన్




కరీంనగర్ బ్యూరో జూన్ 15 (తెలంగాణ వాణి)

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క కు ప్రజల యొక్క అవసరాలు పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందన్నారు.ప్రతిపక్ష నాయకులుగా పాదయాత్ర చేసి ఆనాడు ప్రజల గుండెల్లో నిలిచి పోయారని ప్రజల యొక్క ఆకాంక్ష లు తెలిసిన నాయకుడు భట్టివిక్రమార్క అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, దండి రవీందర్,దన్నాసింగ్,షభానా మహమ్మద్,ఊరడిలత,ముల్కల కవిత,తిరుమల,కీర్తి కుమార్,కిషన్,బషీర్,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు స్వాగతం పలికిన సుడా చైర్మన్



కరీంనగర్ బ్యూరో జూన్ 15 (తెలంగాణ వాణి )

పిసిసి ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన దుద్దిళ్ల శ్రీనుబాబు మంథని వెళు న్న క్రమంలో బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది.గత ఇరవై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా పని చేస్తున్న శ్రీనుబాబు కు పిసిసి లో స్థానం కల్పించడం పట్ల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,కాంపెల్లి కీర్తి కుమార్,పెద్దిగారి తిరుపతి, కొట్టే ప్రభాకర్,దన్న సింగ్,సిరాజ్, ఖమృద్దీన్, జూపాక సుదర్శన్,మీరజ్,ఇమామ్,ముల్కలా కవిత, అస్తపురం తిరుమల, హసీనా,జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ ఈవో కార్యాలయం ముందు ధర్నా....




వేములవాడ,జూన్ 15 (తెలంగాణ వాణి ఆర్ సి ఇంచార్జ్) :

తమ కుమారుని మరణానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు ధర్నాకు దిగిన సంఘటన ఆదివారం రోజున వేములవాడ రాజన్న ఆలయం వద్ద చోటుచేసుకుంది.రాజన్న ఆలయంలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహించే పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన పెంట ఓంకార్ పై ఆలయంలో పనిచేసే అధికారులు విధులకు ఆలస్యంగా వచ్చాడని కులం పేరుతో దూషించడంతోనే తీవ్ర మానసిక క్షోభ కు గురై గత నెల 30న ఆత్మహత్య చేసుకున్నాడని వారి కుటుంబ సభ్యులు ఆలయ ఈవో ప్రధాన ద్వారం ముందు ధర్నా నిర్వహించారు.ఈ విషయం తమకు ఆలస్యంగా తెలిసిందని, కుల అహంకారంతో నాలుగో తరగతి ఉద్యోగులను ఇలా అనేక మందిని అనేకసార్లు అవమానపరుస్తున్నారని వారు ఆరోపించారు.

# వేములవాడ పట్టణంలో సెక్షన్ 144 అమలు

## రోడ్డు వెడల్పులో భాగంగా ప్రారంభమైన కూల్చివేతలు....


CEEDINGS OF THE TAHSILADAR & EXECUTIVE MAGISTRATE,VEMULAWAD

No.B/311/2025 Date: 15.06.2025.

Present: - Sri K. Vijayaprakash Rao.,

Sub:- Land Acquisition – Rajanna Sircilla District –Vemulawada Town & Mandal – Land Acquisition of 8066.00 Sq.Yrds along with (246) Structures for 80 ft road widening work between Sri. Raja Rajeshwara Temple to Mulavagu Bridge in the limits of Vemulawada Village & Mandal – Award Passed – Taking Possession over the land and demolish the acquired structures Promulgation of Section 163 (3) of BNSS (Sec.144 Cr.Pc.) at Vemulawada Town – Orders – Issued

వేములవాడ,జూన్ 15 (తెలంగాణ వాణి ఆర్ సి ఇంచార్జ్) :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణంలో ప్రధాన రహదారి రోడ్డు వెడల్పు దృష్ట్యా భద్రతా చర్యలలో భాగంగా జిల్లా అధికారులు,పోలీస్ శాఖ కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. బ్రిడ్జి నుండి వేములవాడ రాజన్న ఆలయం వరకు కూల్చివేతల కార్యక్రమాన్ని శాంతియుతంగా, అడ్డంకులు లేకుండా చేపట్టేందుకు బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163(3) (సెక్షన్ 144 సీఆర్పీసీ) అమలులోకి తీసుకువచ్చారు.ఈ మేరకు జూన్ 16, 2025 ఉదయం 6 గంటల నుంచి కూల్చివేతల పనులు పూర్తయ్యే వరకు ఈ నిబంధనలు అమలులో ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. కూల్చివేతల ప్రాంతమైన ఆలయ ప్రాంగణం నుండి 100 మీటర్ల పరిధిలో ప్రజలు గుమిగూడటం పూర్తిగా నిషేధించబడినట్లు పేర్కొన్నారు.అధికారుల సూచన మేరకు ప్రజలు సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.

# ఫాసిస్టు కగార్ దాడిని ఖండించండి

**ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో జూన్ 20న బంద్ ను జయప్రదం చేయండి.!**
**భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్.!**

హనుమకొండ జూన్ 15 (తెలంగాణ వాణి స్టాఫ్ రిపోర్టర్)


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ
పత్రిక ప్రకటన తేది: 15-06-2025
భా.జ.పా హిందుత్వ ఫాసిస్టు కగార్ దాడిని ఖండిస్తూ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో జూన్ 20న బంద్ ను జయప్రదం చేయండి!

45 ఏళ్ళ సుదీర్ఘ విప్లవోద్యమ అనుభవం కలిగిన సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ టీఎల్ఎన్ఎస్ చలం అలియస్ ఆనంద్, సుధాకర్, గౌతం, 30 ఏళ్ళ విప్లవోద్యమ అనుభవం కలిగిన కామ్రేడ్ మైలారపు అడెల్ అలియస్ భాస్కర్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు 7గురిని క్రూరంగ హత్య చేసిన ప్రభుత్వ దమనకాండను తీవ్రంగా ఖండించండి! కంద్రంలోని భా.జ.పా హిందుత్వ ఫాసిస్టు ప్రభుత్వం 2026 మార్చి నాటికి మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామని 2024 జనవరి నుండి ఆపరేషన్ కగార్ పేరుతో దేశంలోను మావోయిస్టు ఉద్యమ ప్రాంతాలన్నిటిలో తీవ్ర నిర్బంధాన్ని కొనసాగిస్తూ నరసంహారాలను కావిస్తున్నది. అటవీ సంపదను, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ఏకైక లక్ష్యంతో అటవీ ప్రాంతంలోని ఆదివాసులపై వారికి అండగా ఉండే మావోయిస్టు పార్టీపై వరుసగా దాడులు చేస్తూ 550 మందికి పైగా హత్యలు చేసింది. మే 21 న మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ నంబాల బసవరాజ్ తో పాటు 27 మంది కామ్రేడ్స్ ను పొట్టనపెట్టుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జూన్ 3వ తేదీ నుండి నేషనల్ పార్క్ లో మరొక చుట్టువేత దాడిని నిర్వహించి 7గురు కామ్రేడ్స్ ను హత్య చేసింది.జూన్ 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు వారం రోజుల పాటు నేషనల్ పార్క్ ఏరియా అంతటా ఏరియా డామినేషన్ చేస్తూ వేల సంఖ్యలో బలగాలు చుట్టుముట్టి పెద్దఎత్తున జల్లెడపట్టాయి. అన్నపూర్ గుట్టలను జూన్ 4న బలగాలు మోహరించి చుట్టుముట్టి దాడికి పూనుకున్నాయి. జూన్ 4 రాత్రి చిమ్మచీకటిలో దళం కామ్రేడ్స్ రిట్రీట్ అవుతున్నప్పుడు దారి తప్పిన కామ్రేడ్ గౌతం దళం నుండి విడిపోయాడు. జూన్ 5న ఉదయం 9-10 గంటల మధ్యన ఒంటరిగా ఉన్న కామ్రేడ్ గౌతంను శత్రు బలగాలు చుట్టుముట్టడంతో వారితో పోరాడుతూ కామ్రేడ్ గౌతం అమరుడయినాడు.కామ్రేడ్ గౌతం పశ్చిమ్ గోదావరి జిల్లాలోని సత్యవోల్ గ్రామంలో మధ్య తరగతి రైతు కుటుంబంలో 6వ సంతానంగా 1957 జులై 4 తేదీన జన్మించాడు. విజయవాడలో ఆయుర్వేధ మెడికల్ కాలేజీలో చదువుతూ ఆర్ ఎస్ యూ లో చేరి విప్లవ బాట పట్టి 1981లో పూర్తికాలం కార్యకర్తగా తన కృషిని మొదలు పెట్టాడు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ, అటవీ ప్రాంతాలలో పని చేస్తూ 1997లో రాష్ట్ర కమిటీ సభ్యుని స్థాయికి ఎదిగాడు. 2001 ఏఓబీ స్పెషల్ జోన్ ఏర్పడినప్పుడు అక్కడకి బదిలీ అయి సెక్రెటరీయేట్ మెంబర్ గా, ఏఓబీ సెక్రెటరీగా తన సేవలు అందించాడు. 2004లో ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వంతో మావోయిస్టు పార్టీ చర్చలు జరిపినప్పుడు సుధాకర్ పేరుతో మావోయిస్టు పార్టీ ఏఓబీ ప్రతినిధిగా పాల్గొన్నాడు. 2009 నుండి అమరుడు అయ్యే వరకు క్రాంతి పత్రిక సంపాదికుడుగా, రాజకీయ గురువుగా తన సేవలను అందించాడు.జూన్ 6వ తేదీన పెద్దకాక్లేర్ గ్రామ సమీపంలో ఉన్న మరొక దళంపై శత్రువు బలగాలు దాడిచేసినప్పుడు వారితో పోరాడుతూ కామ్రేడ్ భాస్కర్ అమరుడయినాడు. కామ్రేడ్ భాస్కర్ పేద రైతాంగ దళిత కుటుంబంలో పుట్టిపెరిగాడు. ఇంటర్మిడియేట్ చదువుతూ ఆర్ఎస్ యూలో పనిచేసాడు. 1995లో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలోకి భర్తీ అయి, ఉమ్మడి అదిలాబాద్ ప్లాటూన్ లో పనిచేసాడు. ఉమ్మడి అదిలాబాద్ డివిజన్ కమిటీ డీవీసీఎం గా పనిచేసాడు. 2015లో రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఎన్నుకోబడ్డాడు. అప్పటి నుండి ఇప్పటి వరకు కొమరం భీం-మంచిర్యాల డివిజన్ కమిటీ కార్యదర్శిగా ఉంటూ తన బాధ్యతలను నిర్వహిస్తూ అమరుడయినాడు.జూన్ 6, 7 తేదీ లలో కామ్రేడ్ రైనీ (నేషనల్ పార్క్ ఏరియా కమిటీ సభ్యురాలు) అనారోగ్య కారణంగా ఇరుపగుట్ట గ్రామంలో నిరాయుధంగా ఉన్నప్పుడు పోలీసులు పట్టుకొని హింసించి హత్య చేసారు. కొమరంభీం- మంచిర్యాల డివిజన్ కి చెందిన సభ్యులు కామ్రేడ్ సంతోష్ (భాస్కర్ గార్డ్), కామ్రేడ్ రజని, నేషనల్ పార్క్ ఏరియా 2 పీఎల్ సభ్యుడు కామ్రేడ్ లాల్సూ, కుడియం మహేష్(ఇరుపగుట్ట గ్రామస్తుడు) లను పట్టుకొని హత్య చేసారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకవైపు వరుస దాడులు చేస్తూ మావోయిస్టు పార్టీ నాయకత్వాన్ని చంపుతూ, మరొక వైపు శాంతి చర్చల నాటకం ఆడుతుంది. గతంలో చర్చల ప్రతినిధిగా వచ్చిన కామ్రేడ్ సుధాకర్ ను కూడా చంపింది. ప్రభుత్వం చేస్తున్న బూటకపు చర్చల నాటకాన్ని ఎండగడుతూ, కగార్ దాడులను వ్యతిరేకిస్తూ జూన్ 20వ తేదీన ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాలలో బందును పాటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పిలుపునిచ్చారు. ??

# జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు.



ఖమ్మం బ్యూరో,జూన్-15(తెలాంగాణ వాణి)

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య మరియు శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ రక్తదాన కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్ మరియు సుమారు 30 మంది యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేసినారు.అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్ కుమార్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ , మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు మరియు శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి,మిఠాయిలు పంచి సంబురాలు చేసినారు.అనంతరం వారు మాట్లాడుతూ....ప్రజా నాయకులు బడుగు బలహీన వర్గాల అబివృద్ధి ప్రదాత భట్టి విక్రమార్క అని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపనే ధ్యేయంగా ఆహర్నిశలు శ్రమిస్తున్న శ్రామికుడు భట్టి విక్రమార్క అని కొనియాడారు.పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో రాజకీయంగా ఒక కొత్త ఒరవడిని సృష్టించి పేద ప్రజలకు ధైర్యం కల్పించిన భట్టి విక్రమార్క నిత్యం చెరగని చిరునవ్వుతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు శ్రేణులతో కలిసి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్,మద్దినేని రమేష్,నూకరపు వేంకటేశ్వరరావు, కమతం రామకృష్ణ, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, మాజి యం పి టి సి నల్లమోతు లక్ష్మయ్య,యూసఫ్, రజ్జీ,మహమూద్, మున్నా, జహీర్ భాయ్, సాదే శంకర్, యాసబోయిన శ్రీశైలం, బెజ్జం గంగాధర్, జాని, గోపాల్ , ముజాహిద్దీన్, రమణ, విప్లవ కుమార్ పటేల్, గడ్డం వెంకటయ్య, చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప,ఊరుకొండ చంద్రిక, భవాని, నీలవేణి, బలుసు లక్ష్మి, సుగుణ, కె సుగుణ, నీలవేణి,నల్లమోతు రవి, జ్యోతి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# "ఉక్రెయిన్-రష్యాల మధ్య శాంతికి శరాఘాతం!




"లెనిన్ పుట్టిన నేల మీద రెక్కలు తెగిన శాంతి కపోతం!" "స్వేచ్చను ప్రతిష్టించిన భూమి మీద ఎడతెరిపి లేని రక్తపాతం!""బహుళ జాతుల ధన దాహానికి అక్కడ ధ్వంసమౌతున్న జన జీవితం!""యుద్ధం వెనుక నాటో జడల దయ్యం!""మారణ హోమం వెనుక అమెరికా యుద్ధ భూతం!"ఉక్రెయిన్ రష్యాల మధ్య కొనసాగుతున్న అవాంచనీయమైన,అక్రమ యుద్ధం ఆయా దేశాల్లో శవాల దిబ్బలను,స్మశానాలను సృష్టిస్తున్నది ఎముకల కుప్పలను, భూడిద రాశులను పోగుజేస్తున్నది.ఆ యుద్ధాన్ని సృష్టించిన అమెరికా నాయకత్వంలోని నాటో కూటమిలోని అనేక దేశాలు,వాటి దిక్కులేని ధనదాహం వల్ల అంతులేని లాభాల కోసం ఉత్పత్తి చేసిన మారణాయుధాలను,యుద్ధంలో మరణించిన సైనికుల,అమాయక పౌరుల శవాలను ఖననం చేయడానికి అవసరమైన శవపేటికలను,స్మశాన వాటికలను ఆధునీకరించడానికి,శవాల కుప్పలను,విధ్వంసమైన శిధిలాలను తరలించడానికి అవసరమైన యంత్రాలను అమ్ముకుంటున్నవి.ఈ చర్యను అత్యంత అమానుషమైనదిగా,ఇతరుల ఇళ్లకు నిప్పుబెట్టి, చలికాచుకుంటూ వారి శవాల మీద గుప్పే రూపాయి బిళ్ళలు ఏరుకుని బ్రతికే క్రూరమైన చర్యగా,ప్రజాస్వామిక సమాజం ఖండిస్తున్నది.రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ నాకు మంచి మిత్రుడంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బహిరంగంగా ఒకవైపు చెప్పుకొస్తున్నడు.మరో వైపు రష్యా శక్తి సామర్థ్యాలను, మానవ వనరులను విధ్వంసం చేయడానికి చాటు,మాటుగా కుట్ర చేస్తున్నడు.అమెరికాను నమ్మి దానితో అంటకాగితే, కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదినట్లే ఉంటదని!తెలియక అమెరికా మాటలు నమ్మి, తాళిబాన్ లతో యుద్దానికి దిగిన ఆఫ్ఘనిస్తాన్ ప్రజల పరిస్థితి అందుకు పరాకాష్ట!నేడు అదే రీతిలో "అమెరికాను నమ్మి యుద్ధంలోకి దిగిన ఉక్రెయిన్, శాంతి చర్చలు జరిపించి ఆమోదయోగ్యమైన ఒప్పందాన్ని కుదిరించి యుద్ధ విరమణ చేయించి తీరుతుందని నమ్మిన రష్యాలు కూడా అమెరికాను నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైపోయిన పరిస్థితిని ఎదురుకుంటున్నవి." రష్యా-ఉక్రెయిన్ మధ్య మొదలైన పరస్పర దాడులు ఎడతెగని మొండి యుద్ధంగా మారి సంవత్సరాల తరబడి కొనసాగుతున్నది.శాంతి చర్చలంటూనే వాటిని కొనసాగించడానికి అవకాశాన్ని మిగిలించని, దొంగదెబ్బలు తీసే పరిస్థితి అమెరికా నిర్వాకం వల్ల ఎడతెగని రీతిలో హోరాహోరీగా కొనసాగే పరిస్థితి నెలకొన్నది.2022 ఫిబ్రవరి 24 వ తేదీన ఆరంభమైన ఈ యుద్ధం నాటో కూటమి చలవ వల్ల అంతం లేని యుద్ధం,ఏ మాత్రం వెలగట్టలేనంత తీవ్రమైన విధ్వంసకాండ కొనసాగుతున్నది.అమెరికా ఆధ్వర్యంలో, ఎర్డోగన్ ఆతిద్యంలో టర్కీ వేదికగా కొనసాగుతున్న ఉక్రెయిన్ రష్యాల మధ్య సాగుతున్న చర్చల్లో 6నెలల పాటు కాల్పుల విరమణ పాటిద్దామని చర్చల వేదిక మీద స్వయంగా ఉక్రెయినే ప్రతిపాదించి అంగీకార పత్రం మీద రష్యన్ ప్రతినిధి బృందం సంతకం చేస్తున్న తరుణంలోనే రష్యాలోకి జొరబడి దాని విమాన స్థావరాల మీద ఉక్రెయిన్ భీకరంగా దాడి జరిపి దాని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ను 30/ వరకు ధ్వంసం చేసింది.చర్చలంటూ రష్యాను దృష్టి మరల్చి దానిపైకి ఉక్రెయిన్ ను ఉసిగొలిపి, కోలుకోలేనంత విధ్వంసం చేయించిన అమెరికా,రష్యాను దారుణమైన వెన్నుపోటు పొడిచింది.చర్చలు జరుగుతున్న కాలంలో యుద్ధనీతిని మరిచి,రష్యా మీద ఉక్రెయిన్ దొంగదాడి జరిపింది.ట్రంప్ చెప్పే మాటలు ఏమరుపాటున నమ్మి రష్యా భారీ మూల్యాన్ని చెల్లించుకున్నది.ఒక పథకం ప్రకారమే అమెరికా రచించి ప్రోత్సహించిన ఈ కుట్ర పూరితమైన దాడిని పసిగట్టడంలో రష్యా దారుణంగా విఫలమయ్యింది. తమ భూభాగంలోని అత్యంత పటిష్టమైన సైబీరియా ప్రాంతంలోని ఎయిర్ బేస్ లకు సంబంధించిన సమాచారాన్ని సీఐఏనే సేకరించి ఉక్రెయిన్ కు అప్పగించిన వైనాన్ని,దాడికి సంబంధించిన మెలకువలను, అదునాతన ఆయుధాలను అందించి,రాత్రికి రాత్రే సైభీరియా ప్రాంతంలోని ఎయిర్ పోర్టుల మీద ఉక్రెయిన్ తో మెరుపుదాడి జరిపించి,రష్యాను కోలుకోలేని విధంగా దెబ్బ కొట్టింది.అత్యంత శక్తివంతమైన బ్రిటన్ డ్రోన్లతో రష్యాకు చెందిన 41 ఎయిర్ క్రాఫ్ట్ లను అమెరికా ధ్వంసం చేయించ గలిగింది.అది కూడా ఉక్రెయిన్ సరిహద్దులకు 4,500 కిలో మీటర్ల లోపల రష్యా భూభాగంలోకి చొచ్చుకుని వచ్చి ఒకయా,బెలయా తదితర ఎయిర్ బేస్ లను టార్గెట్ గా విధ్వంసం చేయడాన్ని ఒక ఉగ్రవాద చర్యగా రష్యా ప్రకటించింది.అది ఉక్రెయిన్ చేసిన దాడిలాగే కనిపిస్తున్నప్పటికీ,ముమ్మాటికి ఆ దాడి అమెరికన్ గూడచారి సంస్థ సీఐఏ చేసిన ఉగ్రవాద దాడిగానే యావత్ సమాజం భావిస్తున్నది.ఆరోజు ఆ దాడిలో రష్యాకు చెందిన నాలుగు ఎయిర్ బేస్ స్టేషన్లు పూర్తిగా విధ్వంసం కాగా ఆ తదుపరి రోజు మాస్కో సమీప ఎయిర్ బేస్ వరకు మరో 5 స్థావరాలపై ఉక్రెయిన్ దాడి జరిపింది.ఆ దాడిలో దెబ్బతిన్న ఎయిర్ క్రాఫ్ట్ లల్లో అణు సామర్థ్యం కలిగిన టీయూ-95, టీయూ-22 వంటి వ్యూహాత్మక బాంబర్లు సైతం ఉండటం రష్యాను తీవ్రంగా ఆందోళనలోకి, ఆత్మరక్షణలోకి నెట్టినట్టయింది.అయితే ఈ దాడుల కోసం 18 నెలల కిందట అమెరికా అధ్యక్షుడుగా జోబైడెన్ ఉన్నప్పుడే పక్కా ప్రణాళికలను రూపొందించినట్లు,ప్రచారం కొనసాగుతున్నది. చేసిన పనిని ధైర్యంగా చెప్పుకునే దమ్ములేని పిరికిపంద డోనాల్డ్ ట్రంప్ ను అమెరికన్ యంత్రాంగం కప్పిపెట్టుకొస్తున్నది.పాశ్చాత్య మీడియా అందుకు అవసరమైన కట్టుకథలను చెప్పుకొస్తున్నది. ఉక్రెయిన్ రష్యా యుద్ధంలో ఉక్రెయిన్ కు అమెరికా సంపూర్ణ మద్దతు ఇచ్చే వ్యూహం బైడెన్ కాలంలో ఉండెడిది.కానీ ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉక్రెయిన్ కు కాకుండా,రష్యాకు మద్దతు ఇచ్చే వ్యూహం అవలంబిస్తున్నడు.ఎందుకంటే ట్రంప్-పుతిన్ లు మంచి స్నేహితులు కాబట్టే,రష్యాతో అమెరికా సఖ్యత ప్రదర్శిస్తున్నదని ప్రపంచం దృష్టి మరల్చడానికి జిత్తులమారి నక్కలా పాశ్చాత్య మీడియా ఊదరగొడుతున్నది.దేశ,దేశాల్లోని తాబేధార్ మీడియా అదే దివాలాకోరు ప్రచారాన్ని విస్సన్న చెప్పిందే వేదం అన్నట్లుగా విదేశీ పాలకుల తొత్తులైన స్వదేశీ పాలకుల మూతులు,అమెరికా భూట్లు నాకే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నది.వాస్తవానికి అమెరికా మాత్రమే కాదు, ఒక దేశానికి అధ్యక్షుడుగా ఒక వ్యక్తి మారినా,ఒకే ఆర్థిక విధానాలను కలిగి ఉన్న మరొక పార్టీ అధికారంలోకి వచ్చినా,అక్కడి ప్రజల జీవితాల్లో చేర్పులు గానీ, దాని విదేశాంగ విధానంలో పెను మార్పులు గానీ ఏమీ ఉండవు.ఆయా దేశాల్లోని పారిశ్రామిక వేత్తల కూటమి రూపొందించిన విధానాన్నే"జీ హుజూర్"అని అమెరికా గద్దెనెక్కిన వాడైనా,వాడి తాతైనా అమలు చేయవలసిందే.కాకపోతే ఆ వ్యూహాన్ని అమలు చేయడంలో ఒక్కొక్కనికి ఒక్కో శైలి ఉండవచ్చు!కానీ దోపిడీ దౌర్జన్యాల్లో ఎలాంటి తేడా ఉండదు.అందులో భాగంగానే,ఇజ్రాయల్ తో కలసి అరబ్బుల మీద బీరుట్,గాజాల్లో ఒకతీరు,ఇండియా- పాకిస్తాన్ మధ్య తగాధాలో ఒకతీరు,భారత్ అంతర్భాగంలో మావోయిస్టుల తోని చర్చల్లో మరొక తీరు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో దొడ్డిదారిన ఒకరి పక్షాన నిలబడి నిలబడనట్లుగా, ఇద్దరు కొట్టుకుని చచ్చేలా,ట్రంప్ ఓ నక్క జిత్తుల శైలిని అనుసరిస్తున్నడు."నేను తిట్టినట్లు చేస్తా! నువ్వు అలిగినట్లు చెయ్యి!మన ఇద్దరి ప్రయోజనాలను రక్షించుకోవడం కోసం నేను బెదిరించినట్లు చేస్తా!నువ్వు వణికి పోయినట్లు మినరల్ డీల్ మీద సంతకం చేస్తూ వెళ్ళు!.నిన్ను ఉక్రెయిన్ గద్దె మీదనే ఉంచుతా!నేను రష్యా అధ్యక్షుణ్ణి మెచ్చుకుంటూ ఉంటా!,నువ్వు ఏర్పడకుండా నాలుగు పుచ్చుకుని పుచ్చపగల గొట్టుకుంటూ 'పో!'అని తాను పన్నిన దుష్ట పన్నాగాన్ని అమలు చేయడంలో భాగంగా రూపొందించిన కపట నాటకాన్ని రక్తి గట్టించేలా జెలెన్స్కీని అమెరికా సిద్ధం చేసింది.ప్రపంచం మీదనే కాదు,అమెరికా అంతర్గత వ్యవహారాలలో కూడా ట్రంప్ తుగ్లక్ చర్యల వల్ల ఉత్పన్నమైన పరిస్థితులను నిశితంగా పరిశీలించిన ఆ దేశ ప్రజా శ్రేణులు ట్రంప్ తీరును నిరసిస్తున్నవి.గాజాను కబ్జా పెట్టడానికి పాలస్తినా ప్రజల మీద అమెరికా జరిపిస్తున్న అమానుష హత్యాకాండను ప్రఖ్యాతిగాంచిన హార్వార్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థుల నాయకత్వంలో ట్రంపును జుట్టుబట్టి వరమడుగుతున్నరు.దేశ,దేశాల మీద ట్రంప్ విదిస్తున్న వాణిజ్యపన్నులను,అడ్డగోలుగా విదిస్తున్న ఆంక్షల పద్ధతిని కూడా అమెరికా ఫెడరల్ కోర్టు అభిశంసించింది.కాంగ్రెస్ కు తప్ప నీకు ఆ అధికారం లేదని ట్రంపుకు మోపెడు గడ్డి పెట్టింది.అమెరికా పాలకుడు ఏ నీతి నియమాలకు కట్టుబడని ఫాసిస్ట్ గా ప్రవర్తిస్తున్న తీరును,ట్రంప్ ఒక ఫాసిస్టని యావత్ ప్రపంచం చేస్తున్న ఆరోపణలు నిజమేనని అమెరికా ఫెడరల్ కోర్టు నిర్ధారించింది. యుద్ధాన్ని రాజేసి ఎల్లప్పుడు పాకీకి తప్పయేనాడు ఇండియాకు పూచిక పుల్లంత సహాయం కూడా చేయని లేకి దేశం అమెరికా భారత్ వ్యవహారాల్లో అతిగా తల దూరుస్తున్నది.ఈ మధ్య %ళి6:22 జూఎ, 15/6/2025ఠ% ం91 94911 93495: ఆ దేశ వాణిజ్యశాఖ కార్యదర్శి హోవార్డు లుత్నిక్ రష్యాతో ఇండియా స్నేహాన్ని వదులుకోవాలని భారత పాలకులను నిన్న హెచ్చరిస్తున్నడు.పాక్ ఉగ్రవాదులు మిమ్మల్ని ఊచకోత కోసినా పరవాలేదు వారిని ఏమనకుండా మూసుకుని కూర్చోండి!అంటూ మొన్న పాకిస్థాన్ తో వచ్చిన యుద్ధాన్ని ఆపివేయండని అమెరికా అధ్యక్షుడు భారత పాలకులను బెదిరించాడు.భారత్ లో కంపెనీ లు పెట్టవద్దని ఆపిల్ సీఈఓ తదితరులను బెదిరించాడు.సార్వభౌమాధికార దేశమైన ఇండియా తన వలస గాదని, భారత ప్రజలు తన బానిసలు కాదని,నైతికంగా పాలకులు తన కాలుక్రింద చెప్పులు కారని సిగ్గుమాలిన అమెరికా పాలకులు గుర్తుంచుకోవాలి. ఇండియా మీద జులుం చేయకుండా అమెరికా తన పరిధిలో తాను మూసుకుని ఉండాలి.ఇలాంటి తన దివాలాకోరు రాజకీయ విధానాల వల్ల అంతర్జాతీయ వ్యవహారాల్లో అమెరికా తనను తానే తగ్గించుకుంటున్నది అమెరికా ప్రజల జీవితాలను,ప్రతిష్టను ట్రంపు మంట కలుపుతున్నడు.తనలో లెక్కలేనంత సంస్కరణాత్మకతదాగి ఉన్నదని యావత్ ప్రపంచాన్ని భ్రమింపజేస్తూ, ఇన్నాళ్లు తనకు తగిలించుకుని ఉన్న భూటకపు ముసుగును తానే తొలగించుకుని పూర్తి నగ్నంగా తన అసలు సిసలైన ఫాసిస్ట్ స్వభావాన్ని ట్రంప్ రూపంలో స్వయంగా తానే బహిర్గతం చేసుకున్నది.నేడు ప్రపంచ వ్యాపితంగా,తన స్వార్థ ప్రయోజనాల కోసం కృత్రిమ యుద్దాలను సృష్టించి ఆ యుద్దాల్లో తాను ప్రత్యక్షంగా పాల్గొనకుండా,వెనుక నుండి సహాయ,సహకారాలను అందిస్తూ తన ప్రాంతీయ తొత్తులను ప్రయోగిస్తూ మారణ హోమాలను సృష్టిస్తున్నది.యురోపియన్ యూనియన్ కూడా అమెరికా సైనిక శక్తిని చూసి ఒకవైపు వణికిపోతూ,మరొక వైపు దాని భల్లూకపు పట్టునుండి విడిపించుకోవాలని చూస్తూనే,ప్రపంచ మార్కెట్ లో తన వాటాను నిలబెట్టుకోవడానికి,తోడేలుతో దోస్తీ గట్టిన గుంట నక్కలా,తన బ్రతుకును ఈడ్చుకొస్తున్నది.ప్రపంచంలో తనను డీకొనే దమ్ము ఎవరికీ లేదని విర్రవీగుతున్న అమెరికా తనదైన తల బిరుసు తనంతో అనుసరిస్తున్న అహేతుకమైన విదేశాంగ విధానం వల్ల అది బలహీనపడి దాని స్థానంలోకి చైనా రానున్నది. ఐక్యరాజ్యసమితి తదితరాలకు తన వాటాగా ఇవ్వవలసిన నిధులివ్వకుండా ఎగవేసిన అమెరికా ఖాళీ చేసిన ప్రతీ స్థానంలోకి చైనా చేరబోతున్నది.అది తనదైన దాని సహజ శైలిలో దూకుడుగా ప్రపంచ చాంపియన్ గా మారబోతున్నది."నాటో అంటే శాంతి దూత కాదు!అది పాశ్చాత్య యుద్ధన్మాధుల ముత్తాత!"అమెరికా నాయకత్వంలోని సైనిక కూటమి అయిన నాటో నా నాయకత్వంలో యావత్ ప్రపంచానికి శాంతిని సమకూర్చడం కోసమే ఉన్నదని అమెరికా సుద్దులు చెప్పుకొస్తున్నది. ఈ నాటో ఎందుకు పుట్టింది ఎవరి ప్రయోజనాలకోసం వీర కంకణం కట్టిందంటే?ఒక్క మాటలో చెప్పాలంటే ప్రపంచం మీద దురాక్రమణ జరిపి ప్రపంచ ప్రజల కష్టాలకు,కన్నీళ్లకు కారణమైన పాశ్చాత్య ముష్కర మూకల ప్రయోజనాల రక్షణ కోసం పుట్టిందే నాటో సైనిక కూటమి.ఈ కూటమి ప్రధాన కార్యాలయం బెల్జియంలోని బ్రస్సెల్స్ లో,దాని ఆపరేషన్స్ కమాండ్ కంట్రోల్ ప్రధాన కార్యాలయం ఆ దేశ మరో నగరమైన మోన్స్ సమీపంలో ఉన్నది.బెల్జియం,కెనడా,డెన్మార్క్,ఫ్రాన్స్, ఐస్లాండ్,ఇటలీ,లక్సెంబర్గ్, నెదర్లాండ్స్,నార్వే,పోర్చుగల్,బ్రిటన్,అమెరికా తదితర 12 దేశాలు కలసి 1949లో ఎప్రిల్ 4న నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఒప్పందం మీద సంతకం చేసి,ఆ సైనిక కూటమికి నాటోగా నామకరణం చేసి అప్పుడు అవి అన్నీ కలసి నాటోలో చేరాయి.దాని అసలు లక్ష్యం సోవియట్ యూనియన్ లాగే మిగతా దేశాల్లో కార్మిక వర్గం అధికారంలోకి రాకుండా నిలువరించడానికి,సభ్యదేశాల పెట్టుబడి దారుల సామూహిక రక్షణ కోసం కూటమిగా నాటోను ఏర్పాటు చేశారు.ఇది రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రారంభమైన ప్రచ్ఛన్న యుద్ధం సమయంలో జరిగింది.ప్రస్తుతం విస్తరించబడిన నాటోలో 32 సభ్య దేశాలు ఉన్నవి.ఇవి అల్బేనియా, బెల్జియం,బల్గేరియా,కెనడా, క్రొయేషియా,చెక్ రిపబ్లిక్,డెన్మార్క్, ఎస్టోనియా,ఫిన్లాండ్,ఫ్రాన్స్, జర్మనీ,గ్రీస్,హంగేరి,ఐస్లాండ్, ఇటలీ,లాట్వియా,లిథువేనియా,లక్సెంబర్గ్,మాంటెనీగ్రో, నార్వే,పోలండ్,పోర్చుగల్, రొమేనియా,స్లోవేకియా, స్లోవేనియా,స్పెయిన్,స్వీడన్, టర్కీ,యునైటెడ్ కింగ్డమ్,యునైటెడ్ స్టేట్స్.అలాగే సీటో మరియు సెంటో అనేవి 1955లో కమ్యూనిస్ట్ విస్తరణవాద భయాలకు ప్రతిస్పందనగా ఏర్పడిన ప్రచ్ఛన్న యుద్ధ కాలం నాటి సైనిక కూటములు. ఆగ్నేయాసియాను రక్షించే లక్ష్యంతో సీటోలో యూఎస్, ఫ్రాన్స్,యూకే,న్యూజిలాండ్, ఆస్ట్రేలియా,ఫిలిప్పీన్స్,థాయిలాండ్ మరియు పాకిస్తాన్ ఉన్నాయి.సెంటో లో టర్కీ,ఇరాక్,యూకే పాకిస్తాన్ మరియు ఇరాన్ ఉన్నాయి,వీటిని మొదట బాగ్దాద్ ఒప్పందం అని పిలిచేవారు.రెండు సంస్థలకు స్వతంత్ర నిఘా లేదా సైనిక దళాలు లేవు.1970ల నాటికి మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల ప్రభావం వల్ల 1970ల చివరలో ప్రచ్ఛన్న యుద్ధం తగ్గుముఖం పట్టడంతో,సీటో 30 జూన్ 1977 న,సెంటో 1978 లో రద్దు చేయబడింది.కానీ ప్రపంచంలో కమ్యూనిస్టుల భూచి జూపి సోవియట్ యూనియన్ వల్ల ముప్పు ఉన్నదని సాకు చూపుతూ ఏర్పడిన నాటో రద్దు కాలేదు.ప్రపంచ వ్యాపితంగా కమ్యూనిస్ట్ పార్టీ లు ఏ దేశంలో అధికారంలో లేనప్పుడు, కమ్యూనిస్టుల భయమే లేదు. సోవియట్ రష్యా తునా తునకలై పోయింది. అలాంటప్పుడు మంది కొంపలు కొల్లగొట్టడానికి తప్ప అమెరికా నాయకత్వంలో నడుస్తున్న నాటో కూటమి ప్రపంచంలో ఏం వెలగ బెట్టడానికి ఉన్నదో ప్రపంచానికి నీతులు చెప్పుతున్న పెంటగన్ స్పష్టం చేయాలి.నేడు ప్రపంచానికి ఏదైనా ముప్పు ఉన్నదంటే అది అమెరికా వల్ల,దాని దుష్ట తలంపుల వల్ల తప్ప,ఎవరి వల్ల ఎవరికి కూడా ఎలాంటి ముప్పు లేదు.ఎందుకంటే పారిశ్రామిక విప్లవం వచ్చి కుప్పలు పోసిన పారిశ్రామిక ఉత్పత్తులను అమ్మి సొమ్ము చేసుకోవడానికి అవసరమైన మార్కెట్ల కోసం,ఉత్పత్తుల కు అవసరమైన ముడిసరుకు(ఖనిజ సంపద)ను కొల్లగొట్టుకు రావడానికి యావత్ ప్రపంచాన్ని దురాక్రమణ చేసిన ప్రభుద్ధులే నాటో కూటమి సభ్య దేశాలు!ఒక్క మాటలో చెప్పాలంటే,యావత్ ప్రపంచం మీద బందిపోట్లు జరిపిందే పాశ్చాత్య ముష్కర మూకలని చరిత్ర భోదిస్తున్నది.కాబట్టి ప్రమాదకర గుండాల గుంపు నాటోను అమెరికా రద్దు చేసుకోవాలి.రద్దు చేసుకోకపోతే,నాటో రద్దు అయ్యేవరకు,అమెరికాకు బుద్ధి వచ్చేవరకు అందుకు అవసరమైన ప్రయత్నాలను ప్రపంచ ప్రజలు ఒక్క తాటిపైకి వచ్చి శక్తి వంచన లేకుండా కొనసాగించి తీరాలి.-



ఎస్సార్ యాదవ్ (సీనియర్ జర్నలిస్ట్, సామాజిక,రాజకీయ విశ్లేషకులు)

# సన్నబియ్యాన్ని సొమ్ము చేసుకుంటున్న రేషన్ డీలర్

**తహసిల్దార్ కు క్షర వాణిలో ఫిర్యాదు**

మొగుళ్ళపల్లి జూన్ 15(తెలంగాణ వాణి ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారులకు నెలకు 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్న విషయం విధితమే. జూన్ జూలై ఆగస్టు మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఇవ్వాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించిగ పౌరసరపర్ల శాఖ నుండి మూడు నెలల బియ్యాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక లబ్ధిదారునికి నెలకు 6 కిలోల బియ్యాన్ని అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు పౌరసరఫరాల శాఖ నుండి సంబంధిత ఆయా గ్రామాల రేషన్ డీలర్లకు పంపిణీ చేయడం జరుగుతుంది. కానీ ఇదే అదునుగా భావించిన మొగుళ్ళపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామ రేషన్ డీలర్ వంగ ధనలక్ష్మి రేషన్ షాప్ నెంబర్ 2501322 గల షాపు కు మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 423 కాగా పిడిసిల్ల గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు అందించాల్సిన సన్నబియ్యాన్ని నెలకు ఒక కిలో చొప్పున ఒక్కొక్క రేషన్ కార్డు పై మూడు కిలోలు సన్న బియ్యాన్ని తరుగు పేరుతో ఇవ్వకుండా నెలకు ఒక కిలో చొప్పున మూడు నెలలకు గాను మూడు కిలోల బియ్యాన్ని కట్ చేస్తూ రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని పిడిసిల్ల గ్రామ రేషన్ కార్డు దారులు వాపోతున్నారు.ఇట్టి రేషన్ డీలర్ పై చర్య తీసుకుని ఆపిన బియ్యాన్ని అందించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం తినాలనే సదుద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. పిడిసిల్ల రేషన్ డీలరు వంగ ధనలక్ష్మి అక్రమాలకు అడ్డు లేకుండా పోయిందని గ్రామస్తులు చర్చించుకోవడం జరుగుతుంది .ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుని వద్ద నుండి మూడు కిలో బియ్యాన్ని తక్కువయిస్తూ సొమ్ము చేసుకుంటుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత మండల అధికారులు మరియు జిల్లా అధికారులు సత్వరం స్పందించి ఇవ్వకుండా ఆపిన ప్రతి లబ్ధిదారునికి ఆపిన బియ్యాన్ని అందించాలని కోరుతున్నారు. ఈ తంతుపై కొంతమంది గ్రామస్తులు నిలదీయగా తరుగు పేరుతో కట్ చేయడం జరుగుతుందని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని తెలిపారు. మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల రేషన్ డీలర్ వంగ ధనలక్ష్మి లబ్ధిదారులకు అందించాల్సిన సన్న బియ్యాన్ని పక్క దారి పట్టించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తంతుపై కొంతమంది రేషన్ కార్డు




లబ్ధిదారులు గ్రామస్తులు నిలదీయగా ఏం చేస్తారో చేస్తున్నామని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని తెలిపారు.

**రేషన్ డీలర్ వంగ ధనలక్ష్మి**

ఒక్కో రేషన్ కార్డు పై ఎందుకు మూడు కిలోల బియ్యాన్ని ఇవ్వడంలేదని తెలంగాణ వాని ప్రతినిధి స్పందించి అడగగా గోదాం నుండి వచ్చే బియ్యంలో ఒక్కో బస్తాకు రెండు మూడు కిలోలు త రుగు వస్తుందని అందుకే మూడు కిలోల బియ్యాన్ని కట్ చేస్తూ ఇవ్వడం జరుగుతుందని మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల గ్రామ రేషన్ డీలర్ వంగదాలక్ష్మి తెలిపారు. **తహసిల్దార్ సునీత**

మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామంలో రేషన్ డీలర్ వంగ ధనలక్ష్మి ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారునికి ఇవ్వాల్సిన ఆరు కిలోల బియ్యాన్ని మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి ఇవ్వాలనే ప్రభుత్వం నిర్ణయించిందని దాని ప్రకారం ప్రతి రేషన్ డీలర్ ఇవ్వాల్సిందిగా ఆదేశించిన పిడిసిల్ల రేషన్ డీలర్ వంగ ధనలక్ష్మి ఇవ్వకపోవడంపై గ్రామస్తులు మొగుళ్లపల్లి తాసిల్దార్ సునీతకు శరవాణిలో సమాచారం అందించగా ప్రభుత్వం జిల్లా అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ప్రతి లబ్ధిదారునికి 6 కిలోల సన్న బియ్యం మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపార ఈ విషయంపై స్పందించిన తహసిల్దార్ సునీత పిడిసిల్ల రేషన్ డీలర్ వంగ ధనలక్ష్మిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వర్షంలో ప్రజలు ఇబ్బంది పడొద్దు

ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గులాబ్ నబి స్పందిస్తూ రేషన్ డీలర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం చేపట్టినటువంటి మహోత్సవం కార్యక్రమానికి మూడు నెలలు వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడుతూ గాలివానతో కూడినటువంటి వర్షంలో ప్రజలు ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతో మూడు నెలల బియ్యాన్ని జూన్ నెలలో ఇవ్వడం జరుగుతుంది. జూన్ జూలై ఆగస్టు మూడు మాసాలకు గాను ఒకేసారి బియ్యం ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది కార్యక్రమాన్ని మండలలోని పిడిసిల్ల గ్రామ రేషన్ డీలర్ వంగ ధనలక్ష్మి ప్రతి రేషన్ కార్డుకు మూడు కిలోల బియ్యం తక్కువ ఇచ్చుకుంటూ సొమ్ము చేసుకుంటూ పేదల నోటికాడి అందిన బియ్యాన్ని సొమ్ము చేసుకుంటూన్న రేషన్ డీలర్ వంగదన లక్ష్మి ఇట్టి విషయంపై అధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ధర్నాలు ర్యాలీ నిర్వహించి పేదల మూడు కిలోల చొప్పున కట్ చేసిన బియ్యాన్ని పేదలకు అందేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.





## ఖండాలు దాటి ఉనికిని చాటుకున్న నాట్యం

ఖమ్మం బ్యూరో,జూన్-15(తెలాంగాణ వాణి)

ఖమ్మం నగరం గాంధీ చౌక్ లోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు జరిగాయి. ప్రదర్శనలలో గెలుపొందిన నృత్య కళాకారులకు తిలక్ బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిలక్ మాట్లాడుతూ కూచిపూడి నృత్యం ఇది తెలుగువారి జీవనాడని సగర్వంగా చెప్పుకుంటామన్నారు.కూచిపూడి నృత్యం అనగానే చురుగ్గా, లయబద్ధంగా కదిలే పాదాలు, శిల్ప సదృశ్యమైన దేహ భంగిమలు, ముఖములో పలికించే భావాలు గుర్తుకొస్తాయన్నారు. ఎనిమిది ప్రధాన భారతీయ నృత్యాలలో ఒకటైన కూచపూడి నాట్యం ఒకటన్నారు. మన భారతీయ కళ లపై ఆసక్తితో మన తెలుగువారి సంస్కృతి చిహ్నమైన కూచిపూడి నాట్యాన్ని పలు దేశాల్లో అభ్యసించి ప్రదర్శనలు ఇవ్వడం హర్షనీయమన్నారు. ధర్మం, నీతి, జ్ఞానం,సంస్కృతి సంప్రదాయాలు సామాజిక చైతన్యం తీసుకొచ్చిన శిక్షకులు మాధవరావు నాట్యాచార్యులు ఎంతో అభినందనీయులని తిలక్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మాధవరావు , కూచిపూడి నాట్య ప్రదర్శనలు చేసిన చిన్నారుల తల్లిదండ్రులు హాజరయ్యారు .

## డంపింగ్ యార్డ్ లో చెలరేగిన మంటలు



### సమీప గ్రామాల ప్రజలు పొగతో ఉక్కిరిబిక్కిరి

నల్గొండ రూరల్ మండలం జూన్ 15, (తెలంగాణ వాణి ప్రతినిధి)

నల్గొండ మండలం చందనపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ లో ఆదివారం సాయంత్రం మంటలు ఎగిసిపడడంతో సమీప గ్రామాల్లో పొగ దట్టంగా కమ్ముకొని ప్రజలకు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. డంపింగ్ యార్డ్ పొగతో సమీప గ్రామాలైన చందనపల్లి, కాజీరామారం, శేషమ్మ గూడెం, తానేదారుపల్లి, అల్లిగూడెం గ్రామాల ప్రజలు వాంతులు, శ్వాసకోశ, వికారం, తల తిరుగుడు పలు రోగాల బారిన పడుతున్నామని తెలిపారు. డంపింగ్ యార్డ్ పొగ, బూడిదతో పంట దిగుబడి సక్రమంగా రాక రోగాల బారిన పడుతుందని అదేవిధంగా సమీప గ్రామాల్లో నీరు, గాలి కలుషితం అవుతుందని అన్నారు. డంపింగ్ యార్డ్ నుండి సాయంత్రం రాత్రి వేళల్లో పొగ వస్తుందని, పక్కన మంచినీటి రిజర్వాయర్ ఉదయ సముద్రం కలుషితమవుతుందని సంబంధిత మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు తీసుకొని సమీప గ్రామాల ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని అవసరమైతే డంపింగ్ యార్డ్ ను వేరే చోటికి షిఫ్ట్ చేయాలని కోరారు.

## నీట్ ఫలితాల్లో ఖమ్మం డీఎంఏ ప్రభంజనం..

ఖమ్మం బ్యూరో, జూన్ 15(తెలాంగాణ వాణి)



వైద్య విద్యలో ప్రవేశం కొరకు ఎన్ టి ఏ నిర్వహించిన జాతీయ స్థాయి మెడికల్ ప్రవేశ పరీక్షల ఫలితాల్లో ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు తమ సత్తా చాటారు. డీఎంఏ కు చెందిన విద్యార్థిని తూము వెన్నెల జాతియ స్థాయిలో 307వ ర్యాంకు సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంకు సాధించి డాక్టర్స్ మెడికల్ అకాడమీ కీర్తి పథకాన్ని జాతీయ స్థాయిలో రెపరెపలాడించిందని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఖమ్మం లోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ డైరెక్టర్లు రాయల సతీష్ బాబు, ఈగ భరణి బాబు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డాక్టర్స్ మెడికల్ అకాడమీ ఓపెన్ క్యాటగిరిలో ఆల్ ఇండియా 307వ ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సంస్థ ప్రారంభించిన దగ్గర నుండి ప్రతి ఏడాది కార్పొరేట్ విద్యతో పోటీపడుతూ ఖమ్మం కేంద్రంగా వేలాది మందిని వైద్యులుగా తీర్చిదిద్దిన ఘనత తమ సంస్థకు దక్కుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ప్రస్తుత ఫలితాల్లో డిఎంఏ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ప్రధానంగా ఓపెన్ క్యాటగిరి లోను తమ విద్యార్థులు సత్తా చాటడం తమ సంస్థ యొక్క ఔన్నత్యాన్ని చాటుతుందన్నారు. ఇంతటి ఘనతను సాధించడానికి కారకులైన ఫ్యాకల్టీకి, విద్యార్థులకు, పేరెంట్స్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో ఇదే స్ఫూర్తితో మరిన్ని ఫలితాలు సాధించి మరింత మంది విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలలను నిజం చేస్తామని వారు హామీ ఇచ్చారు.డాక్టర్స్ అకాడమీకి ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 307వ ర్యాంకుఓపెన్ కేటగిరిలో స్టేట్ 11వ ర్యాంకు.నిన్న విడుదలైన నీట్ ఫలితాలలో ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ దేశస్థాయి ఫలితాలు సాధించింది. రాజధాని మినహా తెలంగాణ రాష్ట్రం మొత్తంలో అత్యధిక మార్కులు 626 మార్కులను తూము వెన్నెల సాధించింది. ద్వితీయ స్థానంలో రిషిక శర్మ 588 మార్కులతోను, ప్రియాంక కు ఎస్. టి కేటగిరిలో ఆలిండియా 171 ర్యాంకు సాధించడమే కాకుండా టి. వెన్నెల- 626, రిషిక శర్మ-588, బి. ప్రియాంక - 521, అతియా తరణమ్-509, ఎ. వర్ష-505, కె. మోక్షిత శరణ్య - 496, షేక్. సమీన మధార్ 496, రేణుశ్రీ 489, యశ్వంత్ 482, అయేషా సమీర-481, సీహెచ్ క్షేత్ర 474, జి. వెన్నెల రెడ్డి-467, కె.వి. నిక్షిత-463, జి. అనుష- 461, షేక్. నూరె వసీమ్ యం. డి. సునైనా-450, వైష్ణవి 451, ఎస్ విఘ్నేన్ రెడ్డి- 444, బి. అక్షయ-443, ఎ. ఇందు 443, లోహిత 440, వి. ఆరూష్ నందన్ -439, టి. అక్షిత-438, బి.సచీన్ నాయక్ -436, వహిదా 435, టి. నాగచరిత-433, జి. చరణ్ దేష్ 432, హుమామా -430, వి.నవీన్ కుమార్-427, జి. రిత్విక - 422, బి. వాణి 421, జే షాలిని 421, వీణ-420, (419, బి. రమ్య-417, డి. దర్షిత-416, హట్కర్సాయి కీర్తన- 414, వి. లక్ష్మీ సువర్ణి-413, డి.అంజలి-411, ఎమ్.డి. సైమా అఫ్రోజ్-410, టి. వైష్ణవి-410, కె. శ్రీరామ్ చౌదరీ-408, డి. శ్రుతి-407, శ్రీరామ్ సాయి-405, అంకె. పవన్ కుమార్- 403, ఎస్.మహేష్ కుమార్-402, కె. శ్రీ.చందన-400 , ఎల్. సిద్ధార్థ-400 మార్కులను సాధించారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు దిక్సూచి డీఎంఏ.. అలానే 500 మార్కులపైన 6 గురు, 450 పైన 21 మందికి, 400 మార్కుల పైన 62 మందికి మరియు 122 మందికి పైగా గవర్నమెంట్ %వీదీదూ% సీట్లు సాధిస్తున్న ఏకైక సంస్థ డాక్టర్స్ మెడికల్ అకాడమీ, ఖమ్మం. 2024 లో 108 గవర్నమెంట్ ఎంబీబీఎస్ సీట్లు, 2023 లో 95, 2022 లో 75 మందికి ఎంబీబీఎస్ సీట్లు తెచ్చి రాష్ట్రం మొత్తంలో సీట్లు కి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఏకైక సంస్థ డాక్టర్స్ మెడికల్ అకాడమీ, ఖమ్మం అని మన ప్రాంత వాసులందరూ గర్వంగా అభిప్రాయపడుతున్నారు. ఈ సంధర్భంగా ర్యాంకర్లని ఘనంగా సత్కరించారు. ఈ ఫలితాలు హర్షదాయకం అని కళాశాల యాజమాన్యం రాయల సతీస్ బాబు, ఈగా భరణి కుమార్ లు ఈ సంధర్భంగా గుర్తు చేసారు. విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్ళకుండా, వ్యయ, ప్రయాసాలు పడకుండా మన ఖమ్మంలోనే అందరికి అత్యుత్తమమైన విద్యను అందించాలనే ప్రయత్నం విజయవంతమైనది అని తెలపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులనకు, శ్రేయోభిలాషులకు అధ్యాపక బృందానికి మరియు అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను యాజమాన్యం అభినందించారు.

## పాత సిబ్బందిని లిఫ్ట్ ఆపరేటర్లు గా కొనసాగించాలి .



నడిగూడెం మండలం జూన్: 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)

: గత 28 సంవత్సరాలుగా ఎడమ కాలువ లిఫ్ట్ లలో పనిచేస్తున్న లిఫ్ట్ సిబ్బందిని తొలగించి కొత్త వారిని కాంట్రాక్ట్ పరిధిలో నియమించి ఇన్ని సంవత్సరాలు పనిచేసిన సిబ్బందిని వారి కుటుంబాలని బజారులో రాష్ట్ర ప్రభుత్వం పడేసిందని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలోని రైతు సంఘం ఆఫీసులో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ఎత్తిపోతల ఆపరేటర్స్ సంఘం సమావేశం ఆ సంఘం అధ్యక్షుడు కొరట్ల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ప్రజా సంఘాల నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, కొరట్ల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా లిఫ్టనే నమ్ముకొని లిఫ్టులలో ఆపరేటర్స్ గా పని చేస్తున్న కార్మికుల పొట్ట కొట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గల ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని కొత్త విధానం ప్రవేశపెట్టి కాంట్రాక్టు కార్మికులను నియ మించిందని దీనివల్ల పాత వారికి అన్యాయం జరిగిందని అన్నారు. ఇప్పటికీ రైతు కమిటీలు పాతవారిని కొనసాగిస్తున్నారని కావున ప్రభుత్వం గుర్తించి వేతనాలు మంజూరు చేయాలని వారు అన్నారు. సంబంధిత మంత్రిగారు ఉత్తంకుమార్ రెడ్డి గారు లిఫ్ట్ ఆపరేటర్ కుటుంబాలని ఆదుకోవాలని వారన్నారు. పాత సిబ్బందిలో అర్హత కలిగిన వారిని ఆపరేటర్లుగా, అర్హత లేని వారిని లస్కర్లుగా తీసుకొని వారి కుటుంబాలను ఆదుకోవాలని మంత్రి గారికి తెలియజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కామల్ల శ్రీనివాస్, మోత్కూర్ వీరభద్ర చారి, గద్ద వెంకన్న,నలమాదా వెంకటేష్, పల్లె వెంకటరెడ్డి, రాములు,పచ్చిపాల కనకయ్య, దేవర శ్రీనివాస్ రెడ్డి, దేవినేని విష్ణు, డి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## సమాజానికి మునీర్ చేసిన సేవలు స్ఫూర్తి దాయకం




మందమర్రి టౌన్ జూన్ 15 (తెలంగాణ వాణి విలేకరి)

పాత్రికేయుడిగా, కమ్యూని స్ట్ గా తెలంగాణ ఉద్యమ కారుడిగా సీనియర్ పాత్రి కేయులు మునీర్ సమా జానికి చేసిన సేవలు మనందరికీ స్ఫూర్తి దాయ కమని ఏఐటిసి కేంద్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నా రు. మునీర్ మృతికి సంతాపంగా ఆదివారం మందమర్రి సి ఆర్ క్లబ్ లో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ ఆధ్వర్యంలో సంతాప సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సందర్భం గా పాల్గొన్న సీతారామ య్య మునీర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ దొరల పెత్తము దారికి వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ భావాజాలాలు కలిగిన మునీర్ పేదల పక్షాన నిలిచి అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు. కామ్రేడ్ మునీర్ సింగరేణి కార్మికుడిగా కార్మికుల సంక్షేమానికి హక్కుల కోసం పోరాడుతూ ఆనాటి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. పాత్రికేయుడిగా ఎలాంటి ఛానల్ లు లేని సమయం లో అనేక నిర్బంధాలు, ఒత్తిడిలు తట్టుకొని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జే ఏ సి నేతగా సుదీర్ఘ కాలం ఉద్య మాలు చేసి రాష్ట్ర సాధ నలో కీలక భూమిక పోషించారని అన్నారు. మునీర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒకరు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు ఎఐటియుసి నాయకులు కార్యకర్తలు మునీర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## గోదావరిలో యువకుల మృతి అత్యంత బాధాకరం.

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్

కొమురవెల్లి:జూన్.15 (తెలంగాణ వాణి విలేకరి)



నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నదిలో స్నానం చేస్తూ ఐదుగురు యువకులు దుర్మరణం చెందిన ఘటనపై కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. హైదరాబాద్లోని దిల్సుఖ్నగర్ లోని ఒకే కుటుంబానికి చెందిన యువకులు బాసర సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చి గోదావరి నదిలో స్నానం చేస్తుండగా గల్లంతై మృతి చెందడం తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు.ఇటీవల కాలంలో ఇటువంటి దుర్ఘటనలు వరుసగా జరుగుతున్నాయనీ, జనవరిలో కొండపోచమ్మ సాగర్లో ఐదుగురు, వారం క్రితం మేడిగడ్డ ప్రాజెక్టులో ఆరుగురు యువకులు మృతి చెందిన దుర్విపరీత ఘటనలు గుర్తుచేశారు. నదులు ప్రాజెక్టులు, కాలువల వద్దకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ఇటువంటి ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా నియంత్రించాలని కోరారు. లోతైన ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. యువత భవిష్యత్తు వెలుగు కోసం జీవించాల్సిన వయస్సులో ఇలా ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, మరణించిన యువకుల ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## విగ్రహం తరలిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్

### ఇద్దరు మృతి,ఏడుగురికి తీవ్ర గాయాలు

కోరుట్ల జూన్15(ఆర్.సి తెలంగాణ వాణి)



కోరుట్ల పట్టణంలోని ఆదివారం రోజున బాలాజీ గణపతి విగ్రహాల తయారీ కేంద్రం వద్ద విగ్రహాలు ఒక చోటు నుండి మరొక చోటుకు తరలిస్తున్న క్రమంలో 33కెవి విద్యుత్ తీగలకు తరలిస్తున్న విగ్రహం తగలడంతో విగ్రహం తడిగా ఉండడంతొ విద్యుత్ ప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో సుమారు 9 మంది విద్యుత్ షాక్ కు గురికావడంతో హుటా హుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరు మృతి చెందినారు.కొందరిని మెరుగైన వైద్యం కొరకు జగిత్యాల జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుల కుటుంబాలను ఆదుకుంటాం ప్రభుత్వం తరుపున 5 లక్షల రూపాయల ఎక్స్రేషన్ జువ్వాడి నర్సింగ రావు,తాటిపర్తి జీవన్ రెడ్డి విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి,మృత దేహాలను సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది అని వారికి ప్రభుత్వం తరుపున 5లక్షల రూపాయలు ఎక్స్రేషన్ ప్రకటించారు.

## కరెంట్ షాక్‌తో ఆవు మృతి.



కొమురవెల్లి:జూన్15 (తెలంగాణ వాణి విలేకరి)

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని రసులాబాద్ గ్రామంలో ఎర్రోళ్ల యాదయ్యకు చెందిన ఆవు మేత మేస్తూ ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లగా కరెంట్ షాక్ కొట్టి చనిపోయింది.కాగ ఆవు ప్లేస్ లో మనుషులే ఉంటే పరిస్థితి ఏంటి.?అని ఈ పాపం ఎవరిదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వర్షకాలం మొదలైనందున విద్యుత్ అధికారులు తగు రక్షణ ఏర్పాట్లు చేయారా..విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగ ఆవు మరణించిందని దీనికి బాధ్యత ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వహించాలని,ఆవు మరణించడంతో జీవనోపాధి కోల్పోయిన రైతుకు రెండు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.కాగ రైతు యాదయ్య దుఃఖసాగరంలో మునిగిపోయాడు.

### రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా మనమంతా

# కలిసి పని చేయాలి

### మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి




ఖమ్మం బ్యూరో, జూన్ -15 (తెలాంగాణ వాణి)

రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా మనమంతా కలిసి పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదివారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ అందరికీ ఒకేలా చట్టం ఉండేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తయారు చేసిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయులను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడంతో పాటు ప్రజలకు రాజ్యాంగం ఔన్నత్యాన్ని చెప్పేందుకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్యం కోసం మన పూర్వీకులు చేసిన పోరాటాలు మర్చిపోవద్దని, స్వాతంత్ర్యం కంటే ముందు మన పరిస్థితి, రాజ్యాంగం లేకపోతే మన బ్రతుకు ఎలా ఉండేదో స్వేచ్ఛ ఉంటుందా వంటి పలు అంశాలను గుర్తుంచుకోవాలని, కేంద్రం ప్రస్తుతం రాజ్యాంగ స్ఫూర్తి మర్చిపోయి అధికారం మాత్రమే చేపట్టాలని ప్రాంతాలకు, మతాలకు చిచ్చుపెడుతూ అభివృద్ధిని విస్మరిస్తుందని, సామాన్య ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో స్నానం చేస్తూ 5 గురు మృతి

### మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ద్రిగ్బాంతి వ్యక్తం




నిర్మల్ ,

నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నదిలో స్నానం చేస్తూ ఐదుగురు యువకుల మృతి చెందడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ద్రిగ్బాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ కి ఓ చెందిన కుటుంబం బాసర సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చి ఈరోజు ఉదయం గోదావరి లో స్నానానికి వెళ్ళి ఐదుగురు యువకులు గల్లంతై మృతి చెందారని సమాచారం తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ ల వద్దకు నదుల వద్దకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల జనవరి లో కొండపోచమ్మ సాగర్ లో ఐదుగురు యువకులు , వారం రోజుల క్రితం మేడిగడ్డ ప్రాజెక్ట్ లో పడి ఆరుగురు యువకులు మృతి చెందరు. ఇలాంటి ఘటనలు జరగకుండా తల్లిదండ్రులు వారి పిల్లలను నదులు ,కాలువలు ప్రాజెక్ట్ ల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్ట్ ల ,కాలువల వద్ద లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రేపటి మంచి భవిష్యత్ కలిగిన యువకులు ఇలా చనిపోవడం బాధాకరమని వారి కుటుంబానికి దైర్యం ప్రసాదించాలని ఆ దేవుడిని వేడుకున్నారు. బాసర గోదావరి నదిలో మృతి చెందిన ఐదుగురు యువకులకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana

# సినీ వినోదం



# సిఎంతో సినీ పెద్దలతో భేటీ నేడే

## 22వ తేదీకి బదులు ఆదివారానికి మార్పు

## నేటి సాయంత్రంచంద్రబాబుతో ప్రముఖులు సమావేశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో సినీ ఇండస్ట్రీ పెద్దల సమావేశం తేదీల్లో మార్పులు చేశారు. ఈ నెల 22వ తేదీకి బదులు ఆదివారం సీఎంతో భేటీ కావాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు సాయంత్రం 4గంటలకి అమరావతిలో సీఎం చంద్రబాబుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు భేటీ కానున్నారు. కాగా, ఈ సమావేశానికి పవన్ కళ్యాణ్ నేతృత్వం వహించబోతున్నారు.

పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ కోసం విదేశాలకు వెళ్లనున్నారు.. ఈ నేపథ్యంలో ఆదివారమే సినీ పెద్దల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ భేటీలో సినిమాల్లో తమకు ఎదురవుతున్న సమస్యలు, ఏపీలో షూటింగ్లకు పర్మిషన్, లొకేషన్ సమస్యలు, పన్నుల విధానం, సినీ పరిశ్రమ అభివృద్ధి తదితర అంశాలపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబుతో సినీ పెద్దలు సమావేశం కావడం ఇదే మొదటిసారి. ఇప్పటి వరకు సినిమావాళ్లు సీఎంను కలవకపోవడంతో ఇటీవల పవన్ కళ్యాణ్ తీవ్రంగా మండిపడిన విషయం తెలిసిందే. అలాగే, ఏపీలో థియేటర్ల పరిస్థితి.. సదుపాయాలకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇటీవల సినిమాటోగ్రఫీ శాఖ ఆదేశాలు జారీ చేసింది. రంగంలోకి దిగిన అధికారులు.. థియేటర్లలో తనిఖీలు చేపట్టారు. మరోవైపు, రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్ళు అయినా పూర్తిగా సినీ ఇండస్ట్రీ రాలేదు.. కనీసం సింగిల్ షెడ్యూల్ సినిమా కూడా ఏపీలో తీయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామాలతో ఈ సమావేశానికి మరింత ప్రాధాన్యత చోటు చేసుకుంది. కేవలం సినిమా టిక్కెటల్ ధరలు పెంచుకునే క్రమంలో మాత్రమే కలుస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వం ఏం చెబుతుంది, సినీ ప్రముఖులు ఏం కోరతారనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతుంది.

---------------

## కుబే మూవీ టీజర్ విడుదలకు రంగం సిద్ధం

## హైదరాబాద్ వేదికగా నేడు గ్రాండ్ ఈవెంట్

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర టీజర్ విడుదలకు రంగం సిద్ధం అయ్యింది. హైదరాబాద్ వేదికగా ఆదవారం ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వచ్చే వారం రిలీజ్ కాబోతున్న కుబేర సినిమాపై ఆడియెన్స్‌లో ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ అన్నీ ఇన్నీ కావు. ఎప్పుడెప్పుడు సినిమా రిలీజవుతుందా అని ఉత్కంఠగా వేయిట్ చేస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ , అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తుండగా. ఈ జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే..ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను వాయిదా వేసిన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరగడంతో ఈ వేడుకను వాయిదా వేసుకున్నారు. తాజాగా ఈ వేడుకకి సంబంధించి కొత్త డేట్‌ని ప్రకటించారు. కుబేరా ప్రీ రిలీజ్ వేడుకను జూన్ 15న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. అలాగే ఈ మూవీ నుంచి రేపు -ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు- చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ కార్యక్రమానికి చిత్రబృందంతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది. ట్రైలర్ లాంచ్‌తో సినిమాపై మరింత హైప్ పెరిగేలా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.



--------------

# లిప్‌లాక్‌లకు తాను దూరం

## ఓ సినిమాలో అలా నటించినా..ఎడిటింగ్‌లో కట్

## అలనాటి హీరోయిన్ మధుబాల అంతరంగం

'రోజా' మూవీతో సినీ ప్రియుల హృదయాలు గెలుచుకున్న నటి మధుబాల. ఆ తరవాత జెంటిల్‌మెన్, అల్లరి ప్రియుడు వంటి సూపర్ చిత్రాల్లో మధుబాల పేరు సంపాదించుకుంది. మధుబాల ప్రస్తుతం 'కన్నప్ప' కోసం వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం సహాయ నటి పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న పలు ఇబ్బందుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టినప్పుడు నటిగా తాను కొన్ని షరతులు పెట్టుకున్నానని తెలిపారు. ఒక సినిమా కోసం తాను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. తీరా చూస్తే ఆ సన్నివేశాన్ని తొలగించారని వెల్లడించారు. స్కిన్ షో లేదా ముద్దు సన్నివేశాల్లో నటించడం నాకు నచ్చేది కాదు. అందుకే కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన సమయంలోనే ఆయా సన్నివేశాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆ కారణంతోనే చాలా సినిమాలు వదులుకున్నా. అయితే, ఓ సినిమా కోసం నేను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చింది. సెట్‌లోకి అడుగుపెట్టిన తర్వాత కిస్ సీన్ చేయాలని టీమ్ చెప్పింది. నేను అందుకు అంగీకరించలేదు. కాకపోతే, ఆ సీన్ ముఖ్యమని టీమ్ చెప్పడంతో చేసేది లేకపోయింది. దాంతో లిప్ కిస్ సీన్‌లో యాక్ట్ చేశా. అది నన్నెంతో ఇబ్బంది పెట్టింది. తీరా చూస్తే ఎడిటింగ్ సమయంలో ఆ సన్నివేశం అవసరం లేదని టీమ్ భావించింది. దాంతో సీన్‌ను తొలగించేశారు. ఆ విషయంలో దర్శకుడితో నేను ఏమీ గొడవ పడలేదు. సినిమా కోసం ఎలాంటి సన్నివేశాల్లోనైనా యాక్ట్ చేయాల్సి ఉంటుందని కొంతమంది సీనియర్ నటీమణులను చూశాక నాకు అర్థమైందని మధుబాల చెప్పారు. సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్ చిత్రాల్లో నటించే అవకాశం తనకు వచ్చిందని.. ఆడిషన్స్‌లోనూ తాను పాల్గొన్నానని ఆమె తెలిపారు. అయితే, ఆయా సినిమాలు చివరకు వేరే వాళ్లను వరించాయన్నారు. 'బాజీగర్'లో నటించే అవకాశం మొదట తనకే వచ్చిందని మధు చెప్పారు. పాత్రకు సరైన ప్రాధాన్యం లేదనే ఉద్దేశంతో తాను ఆ ఆఫర్ వదులుకున్నానన్నారు. అదే రోల్‌లో శిల్పాశెట్టి యాక్ట్ చేశారని వివరించారు.

-----------

# క్రేజీ హీరోయిన్ శ్రీలీల బర్త్‌డే

## రెండు సినిమాలకు సంబంధించి పోస్టర్ల విడుదల

ప్రస్తుతం సౌత్ లో క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతోంది శ్రీలీల. అనతి కాలంలోనే తన అందం, అభినయం, ఎనర్జీతో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ జూన్ 14 తన పుట్టినరోజును జరుపుకుంది. ఈ సందర్భంగా శ్రీలీలకు పలువురు విషెస్ చెప్పారు. ఆమె నటిస్తున్న రెండు భారీ ప్రాజెక్టుల నుంచి బ్యాక్ టూ బ్యాక్ స్పెషల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఇందులో 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒకటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్‌లో ఆమె గ్లామర్‌తో పాటు డ్రస్సింగ్ ÷-టస్టైల్ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఇక అలాగే.. మరోవైపు మాస్ రాజా రవితేజ 'మాస్ జాతార' మూవీ నుంచి కూడా బర్త్‌డే స్పెషల్ పోస్టర్ విడుదలైంది.

ఇందులో శ్రీలీల మరోసారి ట్రెడిషనల్ లుక్‌లో కనిపించి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. ఈ సినిమాలో ఆమె పాత్ర కు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు బయటకు రాలేనప్పటికీ, పోస్టర్ చూస్తేనే ఆమె పాత్ర పట్ల ఆసక్తి పెరిగింది. ఇక ఈ రెండు పోస్టర్లు బర్త్‌డే సందర్భంగా విడుదల కావడంతో శ్రీ లీల అభిమానులు సోషల్ మీడియాలో భారీగా పోస్టులు షేర్ చేస్తున్నారు. కాగా శ్రీలీల కెరీర్‌లో చిత్రాలు మరో మైలురాయిగా నిలవనున్నాయి.

-------------

# దర్శకుడిగా మారుతున్న కమెడియన్ రామకృష్ణ

టాలీవుడ్ కమెడియన్ రాహుల్ రామకృష్ణ దర్శకుడిగా మారనున్నారు. నటులు చాలామంది హీరోలుగా లేదా దర్శకులుగా మారుతున్నారు. ఇప్పటికే వేణు బలగం సినిమాతో దర్శకుడుగా మంచి పేరు సంపాదించారు. ఈ క్రమంలో రామకృష్ణ కూడా త్వరలోనే మెగాఫోన్ పట్టి ఒక చిత్రాన్ని తెరకెక్కించ నున్నారు. ఈ మేరకు ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టారు. తాను దర్శకత్వం వహించనున్న తొలి ప్రాజెక్ట్‌కు సంబంధించి నటీమణుల ఎంపిక ప్రారంభించారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా శనివారం ఉదయం ఆయన పోస్ట్ పెట్టారు. దర్శకుడిగా నా తొలి ప్రాజెక్ట్.. మీలో ఎవరికైనా ఆసక్తి ఉంటే దయచేసి మీ షోరీల్స్, ఫొటోలను నా మెయిల్‌కు పంపించగలరని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఆయనే నిర్మాతగానూ వ్యవహరించనున్నట్లు- తెలుస్తోంది. షార్ట్ ఫిల్మ్స్‌తో నటుడిగా మారిన రాహుల్ రామకృష్ణ..'జయమ్ము నిశ్చయమ్మురా'తో పరిశ్రమకి ఎంట్రీ ఇచ్చారు. ఈ చిత్రానికి డైలాగ్ రైటర్‌గానూ వర్క్ చేశారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి' ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ సినిమా తర్వాత ఆయన తెలుగులో 'భరత్ అనే నేను', 'చి.ల.సౌ.', 'గీత గోవిందం', 'కల్కి', 'బ్రోచేవారెవరురా', 'అల.. వైకుంఠపురములో..', 'జాతిరత్నాలు', 'ఓం భీమ్ బుష్' వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు.

----

# పాక్‌లో దంగల్‌ను అందుకే విడుదల చేయలేదు

## ఆనాటి వివరాలు వెల్లడించిన అమీర్ ఖాన్

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పన క్కర్లేదు. అమీర్‌ఖాన్ దర్శకత్వం వహిం చడంతో పాటు- ప్రధాన పాత్రలో రూపొ ందిన తారే జమీన్ పర్ 2007లో విడు దలై సంచలన విజయం సాధించింది.. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందించిన సినిమా సితారే జమీన్ పర్ . 2018లో స్పానిష్ ఛాంపియన్స్ మూవీ ఆధారంగా హిందీలో రూపొందించిన ఈ సినిమాకు దివ్య నిధి శర్మ కథ అందించగా . ÷ూ. ప్రసన్న దర్శకత్వం వహించాడు. ఈ మూవీని అమీర్ ఖాన్ స్వయంగా నిర్మించాడు. జెనీలియా దేశ్‌ముఖ్ కీలక పాత్ర పోషించింది. జూన్ 20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. గత కొద్ది రోజులుగా మూవీ ప్రమోషన్స్ తో బిజీగా ఉన్న అమీర్ ఖాన్ ఆసక్తికర విషయాలు పంచుకుంటు-న్నారు. ఆయన నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ 'దంగల్' పాకిస్తాన్‌లో ఎందుకు విడుదల కాలేదన్న అంశంపై తాజాగా వివరణ ఇచ్చారు. పాక్ లో దంగల్ సినిమా విడుదల కావాలంటే వారు రెండు షరతులు పెట్టారు. మన జాతీయ గీతం, జాతీయ జెండాను మూవీ నుంచి తొలగించాలని అక్కడి సెన్సార్ బోర్డు చెప్పడంతో నేను దానికి ఏ మాత్రం అంగీకరించలేదు. గీతా ఫోగట్ మ్యాచ్ గెలిచిన సన్నివేశంలో భారత జెండాతో పాటు జాతీయ గీతం ఉంటుంది. ఆ రెండింటిని తొలగిస్తేనే ఈ చిత్రానికి అనుమతి ఉంటుందని పాక్ సెన్సార్ చెప్పింది. దీంతో వెంటనే నేను మా సినిమా పాకిస్తాన్ లో విడుదల కాదని చెప్పాను. పాకిస్తాన్ విడుదలను రద్దు చేయడం వల్ల కలెక్షన్స్ విషయంలో కాస్త ప్రతికూల ప్రభావం పడుతుందని నిర్మాతలు నాతో చెప్పారు. అయినప్పటికీ, భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్న దేనికీ మద్దతు ఇవ్వకూడదని స్పష్టంగా ఆరోజే చెప్పాను అని అమీర్ ఖాన్ అన్నారు. సినిమా విడుదల వల్ల డబ్బు వస్తుంది, కానీ దేశ ప్రయోజనాల విషయంలో మేము రాజీ పడం. దేశానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయానికీ మేము ఒప్పుకోము. ఇది నా ఒక్క నిర్ణయమే కాదు, అందరం కూడా అదే అభిప్రాయంతో ఉన్నామని అమీర్ స్పష్టం చేశారు. 2016లో విడుదలైన 'దంగల్' చిత్రం భారత రెజ్లింగ్ చాంపియన్స్ అయిన ఫోగాట్ సిస్టర్స్ జీవితం ఆధారంగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ...2,000 కోట్లకు పైగా వసూలు చేసిన ఈ చిత్రం చైనాలో కూడా ఘన విజయం సాధించింది. కానీ పాకిస్తాన్‌లో మాత్రం రాజకీయ కారణాల వలన విడుదల కాలేదు

-------------------

# నటి కల్పికపై మరో కేసు

ప్రముఖ సినీ నటి కల్పిక గణేష్ మీద రోజుకో వార్త పుట్టుకోస్తోంది. తాజాగా ఆమె పై మరో కేసు నమోదయింది. అసలు విషయంలోకి వెళితే.. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ లో అసభ్యకరమైన పదజాలం ఉపయోగించి తనను దూషించింది అంటూ బాధితురాలు కీర్తన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చింది. ఆ÷-లనైన్ అబ్యూజింగ్ తో పాటు వేధింపులకు కూడా పాల్పడినట్లు ఆమె తన ఫిర్యాదులో తెలిపింది. ఇక సోషల్ మీడియాలో స్టేటస్ పెట్టు-కోవడంతో పాటు-, బాధితురాలికి మెసేజ్ పెట్టి కల్పిక చాలా వల్గర్‌గా మాట్లాడిందట. ఇన్ బాక్స్ మెసేజ్లను, స్టేటస్ పెట్టిన స్క్రీన్ షాట్‌లను పోలీసులకు బాధితురాలు కీర్తన చూపించింది. దీంతో హైదరాబాద్ సైబర్ క్రూమ్ పోలీసులు రంగంలోకి దిగి కేసు నమోదు చేసుకున్నారు.

------------



Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMANAGR-505 001(T.S), EDITOR: JARIPOTHULA SAMPATH ,RNI,NO.APTEL/2012/53127 CELL:9912758107 Email:telanganavani1@gmail.com